# కర్నూలు | నంద్యాల వార్త

20 మే, 2023 శనివారం పేజీలు 4


### జగనన్న సంక్షేమ పాలనలో
## ప్రజల జీవితాల్లో ఆనందాలు



**నంద్యాల క్రైం, మే 19, ప్రభాతవార్త:** జగనన్న సంక్షేమ పాలనలో పేదోళ్ళ జీవితాల్లో ఆనందాలు నింపుతునా న్నయని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం 15వ వార్డు గోపాల్‌నగర్‌లో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆ వార్డు కౌన్సిలర్ అనుషా వైసీపీ నాయకులు సాయిరామ్‌రెడ్డి, ప్రముఖ లీగల్‌సెల్ న్యాయవాది ప్రతాపరెడ్డి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా ఆ వార్డు ప్రజలు అపూర్వస్వాగతం పలికారు. గడప మెట్లెక్కుతూ సంక్షేమ కరపత్రాలు లబ్దిదారులకు అందించారు. తెదేపా నాయకులు సంక్షేమ పథకాలపై తప్పుడు ప్రచారం చేస్తు పబ్బం గడుపుకుంటున్నారని ఏద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో పేద ప్రజలకు సెంటు భూమి ఇచ్చిన పాపానపోలేదని అరోపించారు. టిడ్కో గృహాలు లక్షల రూపాయలకు అమ్ముకోవాలని ఆశించారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పేద వారికి ఒక్కరూపాయకి టిడ్కో గృహాలు ఇచ్చిన ఘనత జగన్‌రెడ్డిది అన్నారు. మొదటి విడతగా 3006 మందికి జగనన్న కాలనీల్లో ఇళ్ళపట్టాలు మంజూరు చేశామని అర్హులైన ఏవరైనా ఉంటే రెండవ విడతలోపంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు. తెదేపా నాయకులవి నోరు తెరిస్తే అబద్దాలు, మోసాలు, కుట్రలు, కుతంత్రాలు కుయుక్తులు పడడంలో ముందుంటారని విమరి శ్శంచారు. ఎన్ని కుప్పిగంతులు వేసినా వచ్చే ఎన్నికల్లో కూడ నంద్యాల్లో ప్రజల ఆశీస్సులతో వైసీపీ జెండా ఎగురవేసి తీరుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో రామసుబ్బయ్య, ప్రదీప్‌రెడ్డి, శ్రీను, సంపత్, షాకిర్, అసిస్టెంటు కమిషనరు వెంకటదాసు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొనా న్నరు.

### అశేష జనవాహిని మధ్య సాగుతున్న
# లోకేశ్ యువగళం పాదయాత్ర

- నారా లోకేశ్‌కు ఘనస్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి
- బనగానపల్లె నియోజకవర్గంలో మొదటి రోజు జరిగిన పాదయాత్ర
- టంగుటూరు శ్రీ పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన నారా లోకేశ్
- యువనేత నారా లోకేశ్‌ను కలిసిన వడ్డెర సామాజిక వర్గీయులు

2లో



**బనగానపల్లెరూరల్, మే19, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర నంద్యాల నియోజకవర్గం నుండి బనగానపల్లె నియోజకవర్గంలోకి శుక్రవారం చేరుకున్నారు. బనగానపల్లె నియోజకవర్గం పరిధిలోని టంగుటూరు గ్రామ శివార్లలో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యువగళం పాదయాత్రను రాయపాడు విడిది కేంద్రం నుండి బనగానపల్లె నియోజకవర్గంలోని బనగానపల్లె మండల సరిహద్దు ప్రాంతమైన టంగుటూరు గ్రామం నుండి సాయంత్రం 4గంటలకు ప్రారంభమైంది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున టీడీపీ శ్రేణులతో కలిసి ఘనస్వాగతం పలికారు. అనంతరం పాదయా త్రను ప్రారంభించారు. టంగుటూరు గ్రామానికి చేరుకోగానే నారా లోకేశ్‌కు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. అదే విధంగా నారా లోకేశ్‌ను చూసేందుకు భారీగా రోడ్ల పైకి మహిళలు, వృద్దులు, యువత పెద్దఎత్తున తరలివచ్చారు. ఇందులో భాగంగానే వారి సమస్యలను నారా లోకేశ్ దృష్టికి తీసుకువెళ్లారు. విద్యుత్ కోతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆ గ్రామ ప్రజలు నారా లోకేశ్‌కు విన్నవించుకున్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి నిత్యవసర వస్తువుల ధరలు, విద్యుత్ చార్జీలు, వంటగ్యాస్, నూనె వంటి వస్తువుల ధరలు ఆకాశన్నంటాయన్నారు. దీంతో సామాన్య ప్రజలు బతకడం చాలా కష్టంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ జగన్ అసమర్ధన పాలనలో పన్నుల భారాన్ని, ప్రభుత్వ విధానాల గురించి అక్కడి ప్రజలకు నారా లోకేశ్ వివరించారు. అనంతరం రైతులతో సమావేశాన్ని నిర్వహించి మళ్లీ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు అవసరమయ్యే విత్తనాలు, ఎరువులు మరియు సేంద్రియ ఎరువుల వంటి వాటి ధరలను తగ్గిస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా అప్పలాపురం గ్రామంలో వడ్డెర సామాజిక వర్గంవారు యువనేత నారా లోకేశ్‌ను కలిసి వారి సమస్యలను విన్నవించుకున్నారు. ఏపీలో దాదాపు 40లక్షల మంది వడ్డెర కులస్తులు ఉన్నారన్నారు. గనులు, భవన నిర్మాణం రంగంలో కార్మికులుగా, ట్యాంకులు, బావులు, ఆనకట్టలు, రైల్వే వంతెనలు, వ్యవసాయ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నమన్నారు. 1970 వరకు వడ్డెరులు ఎస్టీలుగా ఉండేవారని అన్నారు. ఆ తరువాత ఈ వడ్డెర సామాజిక వర్గాన్ని బీసీ ఏ జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. అనంతరామన్ కమిషన్ వడ్డెర విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలనే నివేదిక ఇస్తే దాన్ని ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వారు కోరారు. వడ్డెర విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలన్నారు. వడ్డెరులకు ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలన్నారు. 45 సంవత్సరాలు దాటిన వడ్డెరులకు పింఛన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ సందర్భంగా యువనేత నారా లోకేశ్ స్పందిస్తూ రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక వడ్డెరులతోపాటు బీసీలకు కూడా తీరని ద్రోహం చేశారన్నారు. బీసీలకు చెందాల్సిన రూ.75,760కోట్ల సబ్‌ప్లాన్ నిధులను జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందన్నారు. గత ప్రభుత్వంలో అమలుచేసిన సంక్షేమ పథకాలను జగన్ అధికారంలోకి వచ్చాక ఈ పథకాలన్ని కనుమరుగయ్యాయన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఆదరణ పథకం కింద రూ.964కోట్ల విలువైన పనిముట్లను 90శాతం సబ్సీడీ పై బీసీలకు అందించిన ఘనత టీడీపీ ప్రభుత్వానికే దకి ్కందన్నారు. అదే విధంగా 2018 సంవత్సరంలో మొట్టమొదటిసారిగా వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.147కోట్లను వడ్డెర సామాజిక వర్గానికి కేటాయించడం జరిగిందన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం ఎటువంటి నిధులు ఇవ్వకుండా కార్పొరేషన్లను కూడా నిర్వీర్యం చేసిందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక సత్యపాల్ కమిటీ ఆధారంగా వడ్డెరులకు న్యాయం చేస్తామని నారా లోకేశ్ భరోసా కల్పించారు. అదే విధంగా వడ్డెరులకు చంద్రన్న బీమా పథకాన్ని కూడా వారికి అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కైప గ్రామానికి చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన విడిది కేంద్రానికి చేరుకుని శుక్రవారం పాదయాత్ర ముగించారు. శనివారం బనగానపల్లె పట్టణానికి పాదయాత్ర చేరుకోనున్నది అక్కడ బహిరంగ సభలో ప్రసంగించనున్నారని బనగానపల్లె నియోజకవర్గ పార్టీ ప్రచార కార్యదర్శి మురళీధర్‌రెడ్డి తెలిపారు.

## వాలంటీర్లు అందిస్తున్న సేవలు అభినందనీయం : జిల్లా కలెక్టరు



**నంద్యాల, మే 19, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలో ్లని ప్రజలకు వాలంటీర్లు అందిస్తున్న సేవలు అభినందనీయం అని జిల్లా కలెక్టరు డా.మనజీర్‌జిలాని సమూన్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో వాలంటీర్లకు వందనం కార్యక్రమంపై విజయవాడ నుంచి వర్చువల్ విధానంలో రాష్ట్ర ముఖ్యమ ంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్యక్రమాన్ని కలెక్టరుతో పాటు శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, జడ్పీ డిప్యూటి సిఇఓ సుబా ్బరెడ్డి, డిఎల్‌డిఓ జనార్ధన్, సంబంధిత అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు. ఈసందర ్భంగా కలెక్టరు మాట్లాడుతూ వాలంటీర్ల సేవలు అభినందనీయమని ప్రజల ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలను చేరవేసు ్తన్న వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివి అన్నారు. జిల్లాలో సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర పురస్కారాలు పొందిన గ్రామ వార్డు వాలంటీర్లు 8082 మంది ఉన్నారన్నారు. సేవా వజ్ర నగదు పురస్కారం పొందిన 32 మందికి సర్టిఫికెట్, శాలువ, బ్యాడ్జి మెడల్‌తోపాటు రూ.30 వేల నగదు బహుమతి సేవారత్న పురస్కారం పొందిన 179 మందికి సర్టిఫికెట్, శాలువ, బ్యాడ్జితో పాటు రూ.20 వేల బహుమతి, సేవా మిత్ర పురస్కారం పొందిన 7,871 మందికి రూ.10 వేల నగదు బహుమతితో పాటు సర్టిఫికెట్ శాలువ ప్రధానం ఉంటుందన్నారు. అనంతరం ఉత ్తమ సేవ అందించిన వారికి పురస్కారాలను అందజేశారు. పురస్కారం పొందడంతో మరింత బాధ్యత పెంచుతుందని కలెక్టరు గుర్తుచేశారు. ప్రజలకు, ప్రభుత్వం మధ్య వారధులుగా ఉన్న వాలంటీర్లు బాధ్యతగా పనిచేసి ప్రభుత్వానికి మరింత మంచిపేరు తీసుకురావాలని కలెక్టరు వాలంటీర్లకు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## వాలంటీర్ల సత్కారాలకు 9161 మంది ఎంపిక

- సేవా వజ్ర అవార్డుకు ఎంపికైన 38 మందికి రూ.30వేల చొప్పున నగదు పురస్కారం
- 169 మంది సేవారత్న పురస్కారం గ్రహీతలకు రూ.20 వేల నగదు పురస్కారం
- 8,963 మంది సేవామిత్ర పురస్కారం గ్రహీతలకు రూ.10 వేల నగదు పురస్కారం
- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

2లో



**కర్నూలు, మే 19, ప్రభాతవార్త :** గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు రాష్ట్ర ప్రభుత్వం నగదు ప్రోత్సాహంతో పాటు సేవా వజ్ర, సేవా మిత్ర, సేవా మిత్రలతో జిల్లా వ్యాప్తంగా 9,161 మందిని ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ఉత్తమ సేవలు అందించిన గ్రామ, వార్డు వాలంటీర్లను మూడు విభాగాల్లో ఎంపిక చేయడంతో పాటు నగదు ప్రోత్సాహం అందించు కార్యక్రమాన్ని విజయవాడ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు.. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, కర్నూలు పార్లమెంట్ సబ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్సీ డా.మధుసూధన్, పాణ్యం శాసనసబ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కోడుమూరు శాసన సబ్యులు డా.జె.సుధాకర్, నగర మేయర్ బివై.రామయ్య, డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య, మున్సిపల్ కమీషనర్ భార్గవ్ తేజ, స్థానిక వార్డు కార్పొరేటర్లు తదితరులు వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ, వారు చేసిన ఉత్తమ సేవలను గుర్తించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా రాష్ట్ర ప్రబుత్వం వారు చేసిన సేవలను సేవా మిత్ర, సేవారత్న, సేవావజ్ర లాంటి మూడు విభాగాలుగా విభజించడం జరిగిందన్నారు. సేవా మిత్ర లకు 10వేల నగదుతో పాటు సర్టిఫికేట్, శాలువ, బ్యాడ్జ్, సేవా రత్న లకు 20వేల నగదుతో పాటు సర్టిఫికేట్, శాలువ, బ్యాడ్జ్, మెడల్, సేవా వజ్ర లకు 30వేల నగదుతో పాటు సర్టిఫికేట్, శాలువ, బ్యాడ్జ్, మెడల్ వారి పని తీరు ఆధారంగా ఇవ్వడం జరిగిందన్నారు. ప్రబుత్వం అందజేసే సంక్షేమ పథకాల్లో భాగంగా ముఖ్యంగా పెన్షన్ అంటే వాలంటీర్ గుర్తొచ్చే విధంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అదే విధంగా సచివాలయ వ్యవస్థకు మంచి గుర్తింపు వచ్చిందన్నారు. కేవలం పెన్షన్ మాత్రమే కాకుండా ప్రబుత్వం ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క పథకాన్ని ప్రజలకు హక్కుగా ప్రజల వద్దకు తీసుకెళ్లి వీరు అర్హులా కాదా అని గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందేలా ఒక వారధిలా వాలంటీర్లు ఒక ప్రత్యేక భూమికను పోషిస్తున్నారన్నారు. పాణ్యం శాసనసబ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి పేద ప్రజలకు రాష్ట్ర ప్రబుత్వం ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క పథకాన్ని వారికి అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా గడప గడప కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు పూర్తి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రజలకు మేము అందుబాటులో లేకున్నా మీరు వారికి అందుబాటులో ఉండి ఎన్నో రకాల సేవలు అందిస్తున్నారని కొనియాడారు. కోడుమూరు శాసనస బ్యులు డా.జె.సుధాకర్ మాట్లాడుతూ ఎప్పుడు లేని విధంగా వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నగర మేయర్ బివై.రామయ్య మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రబుత్వం ప్రజలకు మెరుగన సేవలు అందించాలనే ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థను అందుబాటు లోకి తెచిందన్నరు మన ము ఖ్యమంత్రి పాదయాత్రలో మహిళల, వృద్దుల, వికలాంగుల కష్టాలను చూసి

### చీటింగు కేసులో రెండు సంవత్సరాలు
## జైలు శిక్ష
### ఇక్కడ వ్యక్తిని సృష్టి పోర్జరీ



**కోవెలకుంట్ల, మే 19, ప్రభాతవార్త :** ఈ భూమి మీద పడని ఓ మనిషి సృష్టించి ఏకంగా ఒ రిటైర్డ్ ఉద్యోగిని చీటింగు పోర్జరీ చేస్తు మోసము చేసిన కేసులు ఇద్దరు వ్యక్తులకు రె ండు సంవత్సరాలు జైలు శిక్ష, రూ 5వేలు జరిమాణ విదిస్తున్న జూనియర్ సివిల్ జర్జి షేక్ అబ్దుల్ రహామాన్ సంచలన తీర్పు చెప్పారు. కోవెలకుంట్ల యస్ఐ వెంకటరెడ్డి తెలిపిన వివరాలమేరకు మండల పరిదిలో జోలదోరాశి గ్రామానికి చెందిన రఘునాదరెడ్డి సుబ్బారెడ్డికి తప్పుడు పత్రాలు, కలర్ జీరాక్సులతో, ఇక్కడ లేని వెంకటేశ్వరరెడ్డి ఇతనే అంటు సృష్టించి పొలం రిజిస్టేషన్ చేయించిన కేసులో సుందర్శణరెడ్డి చేత చేయించాడు దాని విలువ రూ 2.50 లక్షులు అవి నకిలీగా తేలడము సుబ్బారెడ్డి కోవెలకుంట్ల పోలీసులను అశ్రయించాడు. అవిషయంలో అప్పటి యస్ఐ 2017సంవత్సరముకేసు నమోదు చేశారు ఈ కేసులో వాయిదాలు, తర్వాత శుక్రవారము జర్జి అబ్దుల్ రహామాన్ సంచలన తీర్పు చెప్పారు. నిందితులు ఇద్దరు సుదర్శణరెడ్డి, రఘునాదరెడ్డిను దోషులుగా నిర్దారించి చీటింగు పోర్జరీ చేశారని నిరూపన కావడము వారికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష ఒక్కొక్కరికి రూ 5000జరిమాని విదిస్తు తీర్పు చెప్పారని యస్ఐ చెప్పారు.

## ఈనెల 20న ఇంటర్ పరీక్షలపై సమీక్ష

**నంద్యాల విద్య, మే 19, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డు సప్లమెంటరీ పరీక్షలు 2023కు గాను ఉమ్మడి కర్నూలు జిల్లాలోని చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్, అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్‌లకు, కస్టోడియన్లకు ఈనెల 20న ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు పరీక్షల కన్వీనర్ ఆర్ఐఓ గురువయ్యశెట్టి శుక్రవారం తెలిపారు. ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు ఈనెల 24వ తేది నుంచి జూన్ 1వ తేది వరకు జరుగుతాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 87 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో పరీక్షల కోసం ప్రత్యేకంగా విధులు కేటాయించిన అధికారులందరు కర్నూలు పట్టణంలోని టౌన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసిన సమావేశానికి అందరు తప్పకుండా హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## రాజకీయ నాయకుల మౌనమే రాయలసీమకు అన్యాయం

- రాజకీయ నాయకుల చెవుల్లో సీసం పోసుకున్నారు - కర్ణాటకలో అప్పర్‌భధ్ర, సంగమేశ్వరంలో బ్రిడ్జి కం బ్యారేజ్‌పై నోరు విప్పరు- రాయలసీమకు శత్రువులు నాయకులు, సినీ పరిశ్రమ - రాయలసీమ హక్కుల కోసం ఛలో ఢిల్లీ
- రాయలసీమ స్టీరింగ్ కమిటి ఛైర్మన్ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి



**నంద్యాల, మే 19, ప్రభాతవార్త :** రాజకీయ నాయకులు మౌనం వహించడంతోనే రాయలసీమకు అన్యాయం జరుగుతుందని, చెవుల్లో సీసం పోసుకన్నారని రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి సీమ నేతలపై నిప్పులు చెరిగారు. శుక్రవారం నంద్యాలలో పాత్రికేయుల సమావేశంలో బైరెడ్డి మాట్లాడుతు రాజకీయ నాయకుల మౌనంతోనే రాయలసీమకు అన్యాయం జరుగుతుందని, వారు చెవుల్లో సీసం పోసుకోవడంతేనే ఈ పరిస్థితి దాపురించిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటకలో అప్పర్ భధ్ర డ్యామ్ కడుతున్నా సంగమేశ్వరం వద్ద తీగెల వంతెన బదులు బ్రిడ్జి కం బ్యారేజి కోసం సీమ నాయకులు మాట్లాడక పోవడం దురదృష్టకరమన్నారు. రాయలసీమకు ప్రధాన శత్రువులు రాజకీయనాయకులు, సినీ పరిశ్రమ అన్నారు. 52 నియోజకవర్గాల్లో సేవ్ రాయలసీమ పేరుతో సంతకాల సేకరణకు అందరు ఆదరిస్తున్నారని లక్ష మంది సంతకాలు చేసి మద్దతు తెలిపారని వివరించారు. రాయలసీమలోని కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, తీగెలవంతెన ఏర్పాటు చేస్తే సినిమా షూటింగులకు మాత్రమే పనికి వస్తుందన్నారు. బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మిస్తే 60 టి.ఎం.సి.ల నీరు నిలువ చేస్తే రాయలసీమ ప్రాంతవాసులకు నీటి సమస్య ఉండదని, కర్ణాటకలో అప్పర్ డ్యాం నిర్మిస్తే రాయలసీమకు ఉరితాడులాంటిదని గమనించాలని, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలు, రాయలసీమలోని నాలుగు జిల్లాలు తెలంగాణలో కొన్ని ప్రాంతాల ప్రజలు నష్టపోతారన్నారు. కర్నూలు ఎస్టీబిసి కళాశాలలోనే నష్టపోయామని గుర్తు చేశారు. 1952లో జవహార్‌లాల్ నెహ్రు కర్నూలులోని ఎస్టీబిసి కళాశాలలోనే కర్నూలు రాజధానిగా ప్రకటించారని, కేవలం మూడేళ్ళకే రాజధానిని తరలించుకుపోతున్నా అడిగే నాధుడే లేరన్నారు. అప్పర్‌భద్ర కడుతున్న బ్రిడ్జి కం బ్యారేజ్ కట్టకపోయినా, రిజర్వాయర్లు కట్టక పోయిన, రాజధాని తరలిపోతున్న నేతలకు కావలిసింది ఓట్లు, పదవులు తప్ప సీమ ప్రజల కష్టాలు పట్టడంలేదని ఎద్దేవ చేశారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ళు అవుతున్న నేతల మౌనంతో సీమ ప్రజలు మోసపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయ రాజధాని పేరుతో న్యాయవాదులనే మోసం చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కృష్ణాబోర్డ్ విశాఖపట్నంలో పెట్టినా అడిగే దమ్ము ఈ నాయకులకు లేదన్నారు. రాయలసీమలో ప్రాజెక్టులు, ఐటి, పొలాలలకు నీళ్ళు, నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక వలస కూలీలు, నిరుద్యోగులు ఇతర ప్రాంతాలకు వెళ్ళి హోటళ్ళలో కప్పులు కడుక్కనే పరిస్థితులు వచ్చాయని దీనికి పాలకులే కారణమన్నారు. జాతీయ ప్రాజెక్టులు సీమకు ఎందుకు రావడంలేదో నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంటులో డివిజన్ బిల్లు పాస్ చేసింది వట్టిమాటలేనా అని ప్రశ్నించారు. పార్లమెంట్‌ను ఎలా నమ్మాలో అర్థం కాని పరిస్థితి అన్నారు. రాయలసీమలో ఖనిజ సంపదను దోచుకుపోతున్నారని పేర్కొన్నారు. తిరుమలలో విలువైన సొత్తు కనపడక పోయిన ప్రశ్నించేవారు లేరన్నారు. రాయలసీమలో వేమన, త్యాగయ్య, అన్నమాచార్యులు, పోతులూరి వీరబ్రహ్మం పుట్టిన గడ్డలో రాజకీయ నాయకుల చేతకాని తనంతో నాశనమైందని ఆవేదన వ్యక్తం చేశారు. సినీ పరిశ్రమ వారి స్వలాభం కోసం రాయలసీమ వాసుల బాంబులు, కత్తులు, హత్యలు, రక్తపాతాలు జరుగుతాయని సినీమాలలో చూపించడం వల్ల ఎక్కువ నష్టం జరిగిందన్నారు. రాయలసీమ సమస్యల కోసం త్వరలో ఛలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని, సీమ గల్లీ గల్లిలో జై రాయలసీమ నినాదాలు చేస్తామని, ప్రత్యేక రైళ్ళలో వేలాది మందితో త్వరలో ఢిల్లీ ర్యాలీ చేపడుతామని బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం.ఎస్.నవీన్‌కుమార్, ఎం.వి.రమణారెడ్డి, గోపాల్‌యాదవ్, నందకుమార్ యాదవ్, శివప్రసాద్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, శ్రీలక్ష్మి, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

### ఎఆర్ పోలీసులకు పోలీసు దర్బార్ కార్యక్రమం
## నిర్వహించిన జిల్లా ఎస్పీ

**ఆర్ముడు రిజర్వుడును బలోపేతం చేయాలి...**

**పోలీసుల సంక్షేమానికి సిబ్బంది సమస్యల పరిష్కరమే లక్ష్యంగా కృషి చేస్తామని హామీ ఇచ్చిన జిల్లా ఎస్పీ.....**

**కర్నూలు, క్రైమ్, మే, 19, ప్రభాతవార్త ః-** జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం కర్నూలు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఆర్ముడు రిజర్వుడు పోలీసులతో పోలీసు దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్బింది సమస్యల తీవ్రతను బటి పరిష్కరించుటకు కృషి చేస్తామన్నారు. సిబ్బందికి ఏమైనా సమస్యలుంటే జిల్లా పోలీసు కార్యాలయంలో తనకు నిర్భయంగా తెలియజేసుకోవచ్చున్నారు. తనకు మెసెజ్ గాని లేదా వాట్సప్‌కు గాని సమాచారం తెలియజేవచ్చున్నారు. సమస్యలను బట్టి సబందిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామన్నారు. వేసవికాలంలో వేడ తీవ్రతగా ఎక్కువగా ఉన్నందున బయట విధుల నిర వ్హించే పోలీసులు తగు జాగ్రత్తలుతీసుకుంటూ ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు. ఎఆర్ స్పెషల్ పార్టీ పోలీసుల బందోబస్తులు ఎస్కార్ట్‌డ్యూటీలు సినియార్టి లిస్టు ఎఆర్ నుండి సివిల్ కన్వర్షన్ మ్యూచువల్ బదిలీలు తదితర సమస్యల గురించి ఎస్పీకి ఎఆర్ పోలీసులు విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ వారి సమస్యలను విని తగిన పరిష్కారం చూపుతానని సిబ్బందికి భరోసా కల్పించారు. స్పెషల్ పార్టీ పోలీసులకు జంగిల్ యూనిఫాం కిట్ ఇస్తామన్నారు. బయటి డ్యూటీలకు వెళ్ళినప్పడ సిబ్బంది వెళ్ళడానికి తగిన వాహనాలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. 50ఏళ్ళ వయస్సు దాటి విధులు నిర్వహించే పోలీసులు పికెట్‌లలో ఇతర విధులు నిర్వహించే వారికి తగిన పరిమిషన్లు ఇస్తామన్నారు. పోలీసు విధులలో మంచి ప్రతిభ కనబరచిన వారికి ఒక కమిటి ఏర్పాటు చేసి పారదర్శకంగా అవార్డులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ప్రసాద్ డిపిఓ ఎఓ సురేష్ బాబు ఎఆర్ డిఎస్పీ ఇలియాజ్ భాషా ఆర్ఐలు ఎస్సైలు ఎఆర్ పోలీసు తదితరులు పాల్గోన్నారు.



# వాలంటీర్ల సత్కారాలకు 9161 మంది ఎంపిక

**(మొదటి పేజీ తరువాయి)** సచివాలయం ద్వారా కుల ధృవీకరణ, డేట్ అఫ్ బర్త్ తదితర సర్టిఫికెట్స్ సులభతరంగా అందేలా చర్యలు తీసుకున్నారు, వాలంటీర్ లను ప్రోత్సహించడం కొరకే వాలంటీర్లకు వందనమనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఈరోజు 230 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గాల వారీగా పురస్కారాలు వివరాలుకర్నూలు నియోజకవర్గంలో సేవా వజ్ర క్రింద 6 మంది, సేవా రత్న క్రింద 19 మంది, సేవా మిత్ర క్రింద 1941 మంది ఎంపికయ్యారుపాణ్యం నియోజకవర్గంలో సేవా వజ్ర క్రింద 2 మంది, సేవా రత్న క్రింద 10 మంది, సేవా మిత్ర క్రింద 452 మంది ఎంపికయ్యారుపత్తికొండ నియోజకవర్గంలో సేవా వజ్ర క్రింద 5 మంది, సేవా రత్న క్రింద 25 మంది, సేవా మిత్ర క్రింద 1094 మంది ఎంపికయ్యారుకోడుమూరు నియోజకవర్గంలో సేవా వజ్ర క్రింద 5 మంది, సేవా రత్న క్రింద 25 మంది, సేవా మిత్ర క్రింద 1065 మంది ఎంపికయ్యారుఎమ్మిగనూరు నియోజకవర్గంలో సేవా వజ్ర క్రింద 5 మంది, సేవా రత్న క్రింద 20 మంది, సేవా మిత్ర క్రింద 1281 మంది ఎంపికయ్యారుమంత్రాలయం నియోజకవర్గంలో సేవా వజ్ర క్రింద 5 మంది, సేవా రత్న క్రింద 20 మంది, సేవా మిత్ర క్రింద 968 మంది ఎంపికయ్యారుఆదోని నియోజకవర్గంలో సేవా వజ్ర క్రింద 5 మంది, సేవా రత్న క్రింద 11 మంది, సేవా మిత్ర క్రింద 1001 మంది ఎంపికయ్యారుఆలూరు నియోజకవర్గంలో సేవా వజ్ర క్రింద 5 మంది, సేవా రత్న క్రింద 30 మంది, సేవా మిత్ర క్రింద 1161 మంది ఎంపికయ్యారుజిల్లా వ్యాప్తంగా సేవా వజ్ర క్రింద - 38 మంది, సేవా రత్న క్రింద - 160 మంది, సేవా మిత్ర క్రింద - 8963 మంది ఎంపిక అయ్యారు.అనంతరం జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు వాలంటీర్లకు వందనం కార్యక్రమం ద్వారా 9161 మంది వాలంటీర్లకు మొత్తం రూ.9.39 కోట్ల రూపాయల మెగా చెక్కును అందజేశారు.

## అశేష జనవాహిని మధ్య సాగుతున్న
## లోకేశ్ యువగళం పాదయాత్ర

**(మొదటి పేజీ తరువాయి)** ఈ కార్యక్రమంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి,బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి,బీసీ రామనాథరెడ్డి,మాజీ ఎమ్మెల్యే తనయుడు బీసీ మనోహర్‌రెడ్డి, ఐ.వి.పక్కీర్‌రెడ్డి,కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి,నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి,అంబాల రామకృష్ణారెడ్డి,పి.వి.కుమార్‌రెడ్డి,టంగుటూరు శీనయ్య,రాయలసీమ సలాం,మౌలీశ్వరరెడ్డి,సంగు శంకేశ్వరరెడ్డి,మీరాపురం బత్తుల నారాయణరెడ్డి,వెంకటాపురం అమర్‌నాథ్‌రెడ్డి,వెల్‌కం ఫోటోస్టూడియో అల్తాఫ్,టిప్‌టాప్ కలాం,కొణిదేల పుల్లారెడ్డి,ఎర్రబోలు పవన్‌కుమార్‌రెడ్డి,నాగేంద్రారెడ్డి,టీడీపీ పట్టణ అధ్యక్షులు ఖాసీంబాబు,నుశి విష్ణువర్ధన్‌రెడ్డి,బొబ్బల రామమద్దిలేటిరెడ్డి,కాపులపల్లె సర్పంచ్ తులసిరెడ్డి,పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి,మాజీ ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి,గుళ్లదుర్తి హరి,శ్రీను,పట్టణ ఉపసర్పంచ్ బురాహానుద్దీన్,స్టోర్ ఖాసీం,మెకానిక్ సుభాన్,కార్పెంటర్ షబ్బీర్,ఖాదర్ బాషా,వెంకటాపురం గడ్డం నాగేశ్వరరెడ్డి,ఎర్రగుడి దొనపాటి భాస్కర్‌రెడ్డి,పసుపల షేక్షా,కొంగని శ్రీధర్,కొంగని విజయ్,సుధాకర్,సుబ్రహ్మణ్యం,మీరాపురం ఆర్‌సి నాగిరెడ్డి,బీసీ అభిమానులు,టీడీపీ నాయకులు,కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు
## నిర్వహించడం గర్వంగా ఉంది -ఎమ్మెల్యే శిల్పా

**నంద్యాల టెక్కె, మే 19, ప్రభాతవార్త:** నంద్యాలలో రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందని అందుకు కృషి చేసిన నంద్యాల చెస్ అసోసియేషన్ సభ్యుల కృషి ప్రశంసనీయమని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. నంద్యాలలో శుక్రవారం చదరంగం పోటీల బ్రోచర్‌ను ఎమ్మెల్సీ ఇషాక్‌బాషా, నిర్వాహకులతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్‌బాషాలు మాట్లాడుతూ నంద్యాలలో చదరంగం క్రీడకు ఆదరణ లభించడం ఎంతో అభినందనీయమని నంద్యాల జిల్లా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ చదరంగం పోటీలల్లో క్రీడాకారులు రాణించి రాష్ట్ర స్థాయిలోను, జాతీయ స్థాయిలోను రాణించాలన్నారు. రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షులు డా.రవికృష్ణ, టోర్నమెంట్ చైర్మెన్ హేమంత్‌రెడ్డిలు మాట్లాడుతూ జూన్ 8వ తేది నుండి 11వ తేది వరకు నాలుగురోజుల పాటు నంద్యాలలోని రామకృష్ణ పీజీ కళాశాల ఆవరణలో 19సంవత్సరాల లోపు యువతీ యువకులకు రాష్ట్రస్థాయి ఫిడే ర్యాంకింగ్ ఓపెన్ ఛాంపియన్‌షిప్ చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. విజేతలకు రూ.50వేల నగదు బహుమతులతోపాటు ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాలు అందిస్తామని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ఈ పోటీలలో పాల్గొంటున్న వారికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని మే 31లోపు పేర్లు నమోదు చేసుకోవాలని ఇతర వివరాల కోసం 9010451585 నంబరులో సంప్రందించవచ్చని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈరన్నస్వామివారి రాజగోపురం
## నిర్మాణానికి రూ.2 లక్షలు విరాళం అందజేత

**కౌతాళం, మే19, ప్రభాతవార్త ;** మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయ రాజగోపురం నిర్మాణం కోసం శుక్రవారం కర్నూలుకు చెందిన భక్తులు నాగేంద్రప్రసాద్ రూ.2 లక్షలు చెక్‌ను విరాళంగా అందజేశారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు స్వామివారి దర్శనం కల్పించి స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాలు, ఆశీర్వాదాలు కల్పించి, బాండు పేపర్‌ను అందించి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ స్వామివారి ఆలయ అభివృద్ధికి ముందు కూడా అందజేస్తామన్నారు. స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ జె.కె.మల్లికార్జున, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

- రాజగోపురం నిర్మాణానికి రూ.లక్ష విరాళం

ఈరన్నస్వామి వారి రాజగోపురం నిర్మాణానికి నంద్యాలకు చెందిన టి.వీరేష్‌కుమార్ వారి తల్లిదండ్రులు లేట్ తాండ్రపాటి కృష్ణమూర్తి, టి.రామచంద్రమ్మ పేరు మీద రూ.లక్ష చెక్ రూపంలో విరాళంగా అందజేశారు. ఈ మేరకు వారికి ఆలయ అధికారులు స్వామివారి దర్శనం, స్వామివారి శేషవస్త్రాలు, లడ్డూ ప్రసాదాలు, ఆశీర్వాదాలు కల్పించి, బాండు పేపర్‌ను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్(స్వామి), దేవస్థాన సిబ్బంది ఉన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అమావాస్య పూజలు

**కౌతాళం, మే19, ప్రభాతవార్త ;** మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి వారి ఆలయంలో శుక్రవారం అమావాస్య కావడంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే స్వామివారికి జలాభిషేకం, కుంకుమార్చన, మహామంగళహారతి, పంచామృతాభిషేకం తదితర విశేష పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో క్యూలైన్లు కిక్కిరిశాయి. భక్తులు పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.

## రైతు కుటుంబానికి
## రూ.7 లక్షలు ఆర్థిక సాయం
### - ఎమ్మెల్యేను సన్మానించిన బాధితా కుటుంబం

ఫోటో నం. 19 కౌతాళం 04. మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కౌతాళం, మే19, ప్రభాతవార్త ; మండలంలోని మ్యాళిగనూరు గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి రూ.7 లక్షల ఆర్థిక సాయం వచ్చేలా మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి కృషి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా పథకంలో భాగంగా ఆత్మహత్య చేసుకున్న ప్రతి రైతు కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు జగన్‌మోహన్‌రెడ్డి బాధిత కుటుంబాలకు రూ.7 లక్షలు చొప్పున ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. ఇందులో భాగంగానే దేవరకొని జగదీష్ భార్య లక్ష్మికి మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఆ కుటుంబానికి రూ.7 లక్షల ఆర్థిక సాయం అందించారు. ఈ మేరకు జగదీష్ భార్య లక్ష్మి మాట్లాడుతూ తన భర్త ఆత్మహత్య చేసుకోవడంతో తాను, తన ముగ్గురు కుమారులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయామన్నారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి స్పందించి ప్రభుత్వం ద్వారా రూ.7 లక్షలు ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు రామన్నగౌడ, ఎంపీటీసీ లింగన్నగౌడ, గ్రామ ఉప సర్పంచ్ నాగేష్, కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాలం బంగారు కన్నా చాలా విలువైనది
### - గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ

**పగిడ్యాల, మే 19,ప్రభాతవార్త ;** కాలం బంగారు కన్నా చాలా విలువైనదని గ్రంథాలయ అధికారిణి కరకల మద్దమ్మ అన్నారు. శుక్రవారం మద్దమ్మ మాట్లాడుతూ వేసవి విజ్ఞాన శిబిరంను విద్యార్థులందరినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతి గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలునిర్వహించడం జరుగుతుందన్నారు. వేసవి కాలంలో సమయాన్ని వృధాచేయడంగాని, గడిపినకాలం తిరిగిరాదని కావున సమయం వృధాకాకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు చెస్,క్యారమ్, స్కిప్పింగ్ విద్యార్థులకు అందించారు.బొమ్మచిత్రాలు నీతికథలతో స్నేహం విలువ అనే కథను విద్యార్థులకు వివరించి దాని సారాంశం గ్రంథాలయ అధికారిణి కరకల మద్దమ్మ వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీపాఠశాల విద్యార్థులు, మోడల్‌స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడిన విక్టర్ ఇమ్మాన్యుయేల్ పై
## చర్యలు తీసుకోవాలి - సీపీఐ

**బేతంచెర్ల,మే19,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో పాఠశాల సామాగ్రిని గుట్టుచప్పుడు కాకుండా విక్రయించిన ప్రధానోపాధ్యాయుడు విక్టర్ ఇమ్మాన్యుయేల్ పై చర్యలు తీసుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి యన్నా భార్గవ్ డిమాండ్ చేశారు.నంద్యాల మాజీ ఎంపి కే.కే.ఎస్పీవై రెడ్డి ప్రజలు,విద్యార్థులు దాతల చేత సేకరించిన పాఠశాల సామాగ్రిని విక్టర్ ఇమ్మాన్యుయేల్ గుట్టుచప్పుడు కాకుండా అమ్ముకోవడం పై సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం డిప్యూటీ డీఈవో కిష్టోఫర్ విచారణ చేయడం జరిగిందని భార్గవ్ తెలిపారు.దాదాపుగా రూ.4లక్షలు విలువైన పాఠశాల సామాగ్రిని ఎంపి అందించిన డెస్కులను ఉన్నతాధికారుల అనుమతి లేకుండా,టెండర్లు పిలవకుండా ప్రకటన చేయకుండా విక్రయించి అవినీతికి పాల్పడారని ఆరోపించారు.ఇందులో భాగంగానే డిప్యూటీ డీఈవో విచారణ చేయడం జరిగిందని విచారణలో తేలిన విధంగా ఇమ్మాన్యుయేల్ ను వెంటనే సస్పెండ్ చేయాలని భార్గవ్ డిమాండ్ చేశారు. ఈయనతోపాటు పాఠశాల పూర్వ విద్యార్థులు రామస్వామి,మల్లారెడ్డి,మద్దిలేటి,రామమద్దిలేటి,ఏఐఎస్ఎఫ్ నాయకులు దిలీప్ తదితరులు ఉన్నారు.

## జగనన్న సంక్షేమ రథసాధులు వాలంటీర్లు..



**కోసిగి, మే 19, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా వాలంటరీల చేతుల మీదుగా ప్రజలకు అందించే రథసారధులు వారేనని జగనన్న సంక్షేమ రథసారధులుగా ఉంటూ ప్రజల వద్దకే వెళ్లి సంక్షేమం గురించి చర్చిస్తారని మండల వైకాపా ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి అన్నారు.. శుక్రవారం స్థానిక వైకేపి సమావేశ భవనంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఉత్తమ వాలంటర్లీకు సన్మానంతో పాటు సత్కారం కార్యక్రమాన్ని నిర్వహించారు..మేజరు గ్రామ సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ, ఎంపీపీ లవకుశ ఈరన్న, సింగల్‌విండో అధ్యక్షులు మఠం మహాంతేష్‌స్వామి ముఖ్య అతిధులుగా హాజరైన ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బెట్టన్నగౌడ్, వైకాపా నాయకులు నాడిగేని నాగరాజు, మాజీ జెడ్‌పిటి దళవాయి మంగమ్మలు హాజరయ్యారు.. ఈ సందర్భంగా మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న నేతృత్వంలో ప్రజల చెంతకే వెళ్లి సంక్షేమ పథకాలను అందించే దిశగా ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలంటరీని నియమించడం జరిగిందన్నారు. ఈ వాలంటరీలు ప్రతి ప్రభుత్వ విషయాన్ని ప్రజలకు చేరవేసి వారి నుండి వినతులను స్వీకరించి పై అధికారులకు తెలియజేసి సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తున్నారని, ముఖ్యంగా ప్రతి నెల ఒకటవ తేది తెల్లవారుజామునే ప్రతి ఇంటి తలుపు తట్టి వారికి పింఛన్లు అందిస్తూ సంక్షేమ పథకాల రథసారదులుగా పనిచేస్తున్నారని వారి సేవలను కొనియాడారు.. అనంతరం ఉత్తం వాలంటరీలలో వజ్రమిత్ర, రత్నామిత్రలతో పాటు సేవా మిత్రలను ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్డీ రషీద్, ఉరుకుంద ఈరన్న స్వామి ట్రస్ట్ బోర్డు సభ్యులు బుళ్లి నరసింహులు, యువనాయకులు జగదీష్‌స్వామి, పాఠశాల చైర్మన్ ముకుంద కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ కేయి.నరసింహులు, తదితరులు పాల్గొన్నారు..

## అనుమతులులేకుండా ఇంజన్‌బోట్లలో ప్రయాణికులను
## తరలిస్తున్న ముగ్గురిపై కేసునమోదు - ఎస్ఐ నాగార్జున

**పగిడ్యాల, మే 19,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం ముచ్చుమర్రి పోలీస్‌స్టేషన్‌పరిధిలోని మూర్వకొండ ఘాట్‌వద్ద ఏలాంటి అనుమతులులేకుండా మూర్వకొండ ఘాట్ నుండి శ్రీశైలం రిజర్వాయర్‌మీదుగా అంధ్రప్రదేశ్ నుండి చెల్లెపాడు తెలంగాణ రాష్ట్రంవైపు నకు అక్రమంగా బోట్లలో ప్రయాణికులను బైకులనురవాణా చేస్తున్న ముగు గ్గరిపై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ నాగార్జున శుక్రవారం సాయంత్రం తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నంద్యాలజిల్లా పగిడ్యాల మండలం మూర్వకొండ గ్రామానికి చెందిన పాలూరు వెంకటరాముడు, తెలుగు వెంకటేశ్వర్లు, గొడుగు వెంకటరాముడులపైకేసునమోదు చేసిఇంజన్‌బోటును సీజ్‌చేశామన్నారు. అర్లపాడు ఘూట్ నుండి లేదా చెల్లపాడు ఘాట్ నుండి ఏవరైనా అక్రమంగా ప్రయాణికులనుతరలించినా తిప్పినా వారిపై కేసునమోదు చేస్తామనీ బోటు యజమానులను హెచ్చరించారు. ఇప్పటికీ మూడు కేసులు 12మందిపై బైడోవర్ కేసులునమోదు చేశామన్నారు. ఏలాంటి అనుమతులులేకుండా పునరావృతం అయితే వారిపై రౌడీషీటర్ల ఓపన్‌చేస్తామనీ ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున హెచ్చరించారు.

## సైబర్ నేరాలపై నిఘా ఉంచండి

**హాలహర్వి,మే 19,ప్రభాతవార్త :** మండలంలోని ఆయా గ్రామాల్లో జరుగుతున్న సైబర్ నేరాలపై మహిళా పోలీసులు నిఘా ఉంచాలని ఎస్ఐ విజయ్‌కుమార్ మహిళా పోలీసులకు ఆదేశించారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో దిశ,సైబర్ తదితర చట్టాల అవగాహనపై సచివాలయ మహిళా పోలీసులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామాల్లో ఎవరైనా చట్ట విరుద్దమైన పనులకు పాల్పడితే వెంటనే తమకు సమాచారం అందించాలని ఆదేశించారు. ఎవరైనా గ్రామాల్లో సైబర్ నేరాలకు మోసపోయి ఉంటే అలాంటి వారి వివరాలను తమకు అందించాలని సూచించారు. త్వరలో జరగబోయే వినాయకచవితి ఉత్సవాలకు ప్రతిగ్రామంలో అనుమతి తప్పనిసరిగా తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే లోకఅదాలత్‌లో కేసులు పరిష్కారం అయ్యేలా ఫిర్యాదుదారులకు, నింధితులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలు మనస్పర్థలు వీడి ఐక్యంగా జీవించడానికే ప్రభుత్వం లోక్ అదాలత్ నిర్వహిస్తుందన్నారు. అలాగే కర్ణాటక మద్యం,నాటుసారా తదితర అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఎవరైనా అక్రమ కర్ణాటక మద్యం విక్రయిస్తే వెంటనే సమాచారం అందించాలన్నారు. దిశ యాప్‌పై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ ఇంద్రుడు,పోలీస్ కానిస్టేబుల్ గోవర్ధన్,మహిళా పోలీసులు రేవతి,శిల్ప,శాంతి,అచ్చమ్మ,శ్రీదేవి, హైమావతి,వాణి,శుభశ్రీ తదతరులున్నారు.

## ఘనంగా పుచ్చలపల్లి
## సుందరయ్య వర్ధంతి వేడుకలు

**మంత్రాలయం,మే 19,ప్రభాతవార్త:**నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.సిపిఎం మండల నాయకులు జయరాజు ఆధక్షతన ఈ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అంజిబాబు మాట్లాడుతూ సుందరయ్య తన జీవితం మొత్తం ప్రజల కోసమే త్యాగం చేశారని కొనియాడారు.దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు.ఉన్నత కుటుంబంలో జన్మించి పేద ప్రజల కొరకు అంకితభావంతో పనిచేసిన వ్యక్తి సుందరయ్య అని వెల్లడించారు.ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రమేష్,లక్ష్మన్న,మారెప్ప తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీ స్కూల్‌లో విచారణ
## చేపట్టిన డిప్యూటీ డీఈవో

**బేతంచెర్ల,మే19,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు విక్టర్ ఇమ్మాన్యుయేల్ అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణల పై డిప్యూ ్యటీ డీఈవో కిష్టోఫర్ శుక్రవారం విచారణ చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ డీఈవో మాట్లాడుతూ పాఠశాలలోని 42 ఇనుప డెస్కులను తుప్పు పట్టాయని రూ.25వేలకు విక్రయించినట్లు ప్రధానోపాధ్యాయుడు ఒప్పుకోవడం జరిగిందని సంబంధిత మొత్తాన్ని పాఠశాలలోని విద్యార్థులకు వివిధ వసతులు సమకూర్చేందుకు ఖర్చు చేయడం జరిగిందని వివరణ ఇచ్చినటు ్ల డిప్యూటీ డీఈవో తెలిపారు.డెస్కులను విక్రయించడానికి వసతులను కల్పించడానికి ఉన్నతాధికారుల అనుమతులుగాని,స్కూల్ పేరెంట్స్ కమిటీ తీర్మానాలుగాని ఉన్నాయా అని డిప్యూటీ డీఈవోని అడుగగ అలాంటివేమి లేవని అందుకు సంబంధించి తనకు అవగాహనలేక జరిగిందని ప్రధానోపాధ్యాయుడు తెలిపినట్లు డిపూ ్యటీ డీఈవో తెలిపారు.దీని పై ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్లు ఆయన తెలిపారు.

## పర్యావరణ జీవనశైలి ప్రతిఒక్కరు
## అలవర్చుకోవాలి - రేంజర్ శ్రీపతినాయుడు

**చాగలమర్రి,మే19,ప్రభాతవార్త:** అటవీప్రాంత సమీప గ్రామ ప్రజలు పర్యావరణ జీవనశైలిని అలవర్చుకోవాలని రుద్రవరం రేంజ్ అధికారి శ్రీపతినాయుడు కోరారు.మండలంలోని కేపి తండా,చింతలచెరువు,బైరవగుండాల క్షేత్రంలోని ప్రజలకు పరా ్యవరణ జీవనశైలి పై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్లాస్టిక్ వస్తువులను వాడడం పూర్తి మానేయాలన్నారు.ఇంధనాన్ని నమ్ముకోకుండా ప్రతి వ్యక్తి శరీర శ్రమను నమ్ముకోవాలన్నారు.నీటిని పొదుపుగా వాడితేనే భావితరాలకు ఉపయోగం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫారెస్టర్ కిషోర్ కుమార్,ఎఫ్‌బీవోలు సుభాష్,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్య
## జీవితం నేటి తరానికి ఆదర్శం

**ఆదోని,మే 19,ప్రభాతవార్త :** పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటితరానికి ఆదర్శమని సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటేశులు,సీనియర్ నాయకులు మహానందరెడ్డి,పట్టణ,మండల కార్యదర్శులు లక్ష్మన్న,లింగన్నలు అన్నారు. శుక్రవారం పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర ్ధంతి స్థానిక సిపిఎం కార్యాలయం నందు గోపాల్ అధ్యక్షతన జరిగింది. ముందుగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం అట్టడుగు వర్గాల అభ్యున్నతికై,భూమి,భుక్తి కోసం విముక్తి కోసం పోరాడిన వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. ఆదాని,అంబానీలకు దాసోహం అంటూ నిత్యవసర వస్తువులు,గ్యాస్,పెట్రోల్ ధరలు పెంచి దేశాన్ని సామాన్యులు లూటీ చేస్తున్న బిజెపికి కర్ణాటకలో ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. రాబోయే 2024సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి దేశవ్యాప్తంగా ప్రజలు బుద్ధి చెప్పబోతున్నారని సంకేతాలను కర్ణాటక ఫలితాలు వెల్లడిస్తున్నాయన్నారు. విలువలతో కూడిన రాజకీయాల కొరకు జరిగే కృషిలో భాగస్వాములు కావాలన్నారు. సుందరయ్య స్ఫూర్తితో నేడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమిద్దామన్నారు. పట్టణ,మండల నాయకులు తిప్పన్న,ముక్కన్న,వీరారెడ్డి, రామాంజనేయులు, భాష,శ్రీనివాసులు,వెంకటేశులు,నాగరాజు,రామప్ప,తిక్కన్న తదితరులు పాల్గొన్నారు.

## శనీశ్వర జయంతి వేడుకలు

**కల్లూరు, మే 19, ప్రభాతవార్త:** శ్రీశ్రీశ్రీ అవధూత రామిరెడ్డి తాత గోశాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శనీశ్వర జయంతి వేడుకలు, అమవాస్య సామూహిక గోపూజ కార్యక్రమం శుక్రవారం కల్లూరి ఎస్టేట్‌లోని గోశాలలో గో భక్తులు, హిందూ బంధువులు కార్యక్రమంలో పాల్గొని దిగ్విజయం చేశారు. సకల దోశ నివారణకు, ఆయురారోగ్యాలకు, మనోవాంఛ కోరికలు నెరవేరాలని రుద్రయాగం ఏర్పాటు చేయడం జరిగింది.కార్యక్రమంలో భక్తులు పాల్గొని సామూహిక గోపూజ కార్యక్రమం జరిపి గోమాత అశీస్సులు పొందిరి. ఈకార్యక్రమంలో భాగంగా శనీశ్వర జయంతి సందర్భంగా శనీశ్వరుడికి నల్ల నువ్వులతో భక్తుల యోగ క్షేమాల కొరకు వారి గోత్ర నామాలతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం రుద్రయాగం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు యాగంలో పాల్గొని జయప్రదం చేశారు. అనంతరం సకల దేవత స్వరూపిణి అయిన గోమాతకు పూజ జరిపించి గోశాలలోని గోమాతలన్నింటికి గో గ్రాసం అందించి గోమాత అశీస్సులు పొందిరి. అనంతరం పూజల్లో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమం అవధూత రామిరెడ్డి తాత గోశాల అధ్యక్షులైన దాసరి రామచంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.

## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి

**ఆస్పరి,మే 19,ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఆస్పరి సిపిఎం పార్టీ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని సిపిఎం నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిరుమాన్‌దొడ్డి మాజీ సర్పంచ్ చిన్న సుంకన్న,సిపిఎం మండల కార్యదర్శి హనుమంతు,మండల నాయకులు బాలకృష్ణలు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య భూస్వామ్య కుటుంబంలో పుట్టి నిరుపేదలకు సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఆయన పేరు సుందరంరెడ్డిగా ఉన్న పేరు ఆయన సుందరయ్యగా మార్చుకున్నారన్నారు. తనకున్న ఆస్తిని మొత్తం పేదప్రజలకు పంచిపెట్టి వ్యవసాయ కార్మిక సంఘాన్ని నిర్మించారన్నారు. దేశంలో తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిపెట్టిన ఘనత పుచ్చలపల్లి సుందరయ్య అని చెప్పవచ్చన్నారు. దేశంలో కమ్యూనిస్టు పార్టీ కొరకు ఎంతో కృషి చేసి ఎన్నో కేసులు నిర్బంధాలను ఎదుర్కొని ధైర్యంగా ముందుకు సాగిన మహనీయుడు అని పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సమయంలో కూడా పార్లమెంట్‌కు సైకిల్‌పైన వెళ్లిన వ్యక్తి అన్నారు. అనంతరం సుందరయ్య వర్ధంతిని పురస్కరించుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రఘురామిరెడ్డి ఆద్వర్యంలో గర్భిణులు,బాలింతలకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు. అలాగే మండల పరిధిలోని జొహరాపురంలో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర ్ధంతిని ఘనంగా నిర్వహించుకున్నారు. బ్రహ్మయ్య గుడి ఆవరణలో సిపిఎం సీనియర్ నాయకులు మానిక్యప్ప,మాజీ సర్పంచ్ కె మల్లేష్‌ల ఆద్వర్యంలో ప్రజలకు చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రంగస్వామి,మహానంది,వెంకటరాముడు,ఈరన్న,రామాంజనేయులు,వెంకటేష్, బలరాం,లింగన్న,నౌనేపాటి,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దేవరగట్టులో అమావాస్య పూజలు

**హొళగుంద,మే 19,ప్రభాతవార్త :** మండలంలోని నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాల మద్య ఎత్తైన కొండల్లో వెలసిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారంఅమావాస్య కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు జయమల్లప్ప స్వామి,మల్లికార్జున స్వామిలు మాలమల్లేశ్వర స్వామికి జలాభిషేకం,బండారు అర్చన,అమ్మవారికి కుంకుమార్చన,మహామంగళారతినిచ్చి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. బళ్లారికి చెందిన మహిళా భక్తురాలు ప్రతి మెట్టుకు బండారు కుంకుమ అంటిస్తూ గిరిపైకి మోకాళ్లపై ఎక్కారు. అలాగే మరికొంత మంది మహిళలు ప్రతిమెట్టుకు బండారు అంటిస్తూ,టెంకాయ కొడుతూ,పూలు పెడుతూ,కర్పూరం అంటిస్తూ గిరిపైకి ఎక్కారు. విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,సభ్యుల ఆద్వర్యంలో అన్నదాన వసతి కల్పించారు. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## రోగాల బారిన పడకుండ పరిసరాలను
## పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**దేవనకొండ,మే 19,ప్రభాతవార్త :** ప్రజలు రోగాల బారిన పడకుండ తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి సాయిబాబా సూచించారు. శుక్రవారం దేవనకొండలో డ్రైడే ప్రోగ్రామ్ నిర్వహించగా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడురోజులుగా వాటర్ పైప్‌లైన్ లీక్ అవుతుందని మరమత్తులు చేపట్టాలని పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి సిబ్బంది హనుమంతమ్మ,రాంమోహన్,ఏఎన్ఎం వెంకటమ్మ,ఆశాలు పాల్గొన్నారు.

## వార్తకు స్పందన
### - బోరుకు మరమ్మతులు చేసిన అధికారులు

**అవుకు,మే19,ప్రభాతవార్త:** తండాకు 'నీటి' కష్టాలు శీర్షికను వార్త దినపత్రికలో ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే.ఈ వార్తకు అధికారులు స్పందించి నూతన మోటరును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కరీముల్లా మాట్లాడుతూ అవుకు మండలంలోని మండేనాయక్ తండాలో ఎర్త్ సమస్య ఉండడంతోపాటు పాత మోటర్ చెడిపోయిందని దీని స్థానంలో కొత్త మోటర్‌ను ఏర్పాటు చేశామన్నారు.అలాగే ఏఈ కరీముల్లా గ్రామంలోనే ఉండి మోటార్‌కు ఎర్త్ కోసం గుంతను తవ్వించి అందులో ఇసుక,బొగ్గుతో నింపి ఎర్త్ సమస్యతోపాటు నూతన మోటర్‌కు విదు ్యత్ సమస్య లేకుండా తగు చర ్యలు తీసుకుని నీటి సమస్యను పరిష్కరించడం జరిగింది.కొత్త బోరును ఏర్పాటు చేయించి గ్రామ ప్రజలకు తాగునీటిని సమస్యను తీర్చడంలో, నీటి సమస్యను అధికారుల దృష్టికి తీసుకుపోయి దానిని పరిష్కరించేందుకు కృషి చేసిన వార్త దినపత్రికకు ప్రజా సంఘాల నాయకులు,గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదోనివాసి దుబాయ్‌లో సురక్షితం

**ఆదోనిటౌన్, మే19, ప్రభాతవార్త ;** కర్ణాటక ఏజెంట్ చేతిలో మోసపోయి దుబాయ్‌లో బంధీగా ఉన్న ఆదోనివాసి ఇమ్రాన్ గల్ఫ్ కార్మికుల రక్షణ సమితి అధ్యక్షుడు గుండెల్లి నరసింహా వద్ద సురక్షితంగా ఉన్నానని శుక్రవారం ఫేస్‌బుక్, వాట్సాప్ ద్వారా తెలియజేశాడు. ఏపీఎన్ఆర్‌టీ వారు విషయం తెలుసుకుని దుబాయ్‌లో గల్ ్ఫ కార్మికుల రక్షణసమితి అధ్యక్షుడు నరసింహాకు విషయం తెలియజేయడంతో వెంటనే ఆయన స్పందించి తానున్న ప్రాంతానికి చేరుకుని తనను కాపాడడం జరిగిందన్నారు. ఇండియన్ కౌన్సిలేట్ వద్దకు తీసుకెళ్లినట్లు తెలిపాడు. వారు వీలైనంత తొందరలోనే ఇండియాకు తనను పంపించాలని తాను కోరినట్లు సోషల్‌మీడియా ద్వారా ఇమ్రాన్ తెలిపారు. త్వరలోనే తాను ఇండియాకు వచ్చేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పాడు.

## రెజ్లర్లకు న్యాయం చేయాలని కోరుతూ కొవ్వొత్తుల ప్రదర్శన

**నంద్యాల టెక్కె, మే 19, ప్రభాతవార్త:** మహిళా రెజ్లర్లపై(మల్లయోధులు) లైంగిక వేధింపులకు పాల్పడిన భాజపా ఎంపిని తక్షణమే అరెస్టు చేసి శిక్షించి రెజ్లర్లకు న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం జన విజ్ఞాన వేదిక (జేవీవీ), విజ్ఞాన కేంద్రాల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. జేవీవీ జిల్లా ఉపాధ్యక్షులు బి.రామరాజు అధ్వర్యంలో చేపట్టిన ఈకార్యక్రమంలో సీఐటీయు సీనియరు నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు తోటమద్దులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్, సీనియరు న్యాయవాది బి.శంకరయ్య, సీఐటీయు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి.లక్ష్మణ్, కెఎండీ.గౌస్, జిల్లా ఐద్వా అధ్యక్షురాలు టి.నిర్మల పాల్గొని మాట్లాడారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న భాజపా ఎంపి బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేసి శిక్షించకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిస్తుందని అన్నారు. రెజ్లర్లు చేస్తున్న పోరాటానికి భాజపా ప్రభుత్వం స్పందించకుండా వారిపై ఎదురుదాడికి దిగి నిరసన చేస్తున్న జంతర్‌మంతర్ వద్ద విద్యుత్తు, నీరు వంటి సౌకర్యాలను తొలగించిందన్నారు. ప్రభుత్వ బెదిరింపులకు భయపడకుండా, పోలీసులు ఒత్తిడి తెచ్చినా రెజ్లర్లు నిరసన తెలుపుతున్నారని, వారికి మద్దతుగా ప్రజాసంఘాలుగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. రెజ్లర్లకు న్యాయం జరిగేంతవరకు పోరాటాలు కొనసాగిస్తామని వారికి మద్దతుగా ప్రతి ఒక్కరు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వెంకటలింగం, సుబ్బారావు, డీవైఎఫ్ఐ నాయకులు అవుకు లక్ష్మణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో సుస్థిర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**నంద్యాల టెక్కె, మే 19, ప్రభాతవార్త:** దేశంలో సుస్థిర అభివద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని ప్రజలు భావిస్తున్నారని అందుకు నిదర్శనమే కర్ణాటకలో ప్రజలు ఇచ్చిన తీర్పు అని నంద్యాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి చింతలయ్య పేర్కొన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రిగా సిద్ధరామయ ్య, ఉప ముఖ్యమంత్రిగా డీకే.శివకుమార్ శనివారం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా వారికి అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. అలాగే కర్ణాటక రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో భాజపా కుట్రలను, ఎత్తుగడలను తిప్పి కొట్టి కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు ఏఐసీసీ పరిశీలకులు మాజీ మంత్రి రఘువీరారెడ్డి, పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జె.లక్ష్మీనరసింహయాదవ్‌లు అహర్నిషలు కృషి చేశారని తెలిపారు. ఈ గెలుపు భాజపాకు చెంపపెట్టులాటిందని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ తప్పక విజయం సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## ఉపాధ్యాయ పదోన్నతుల్లో రూల్ అఫ్ రిజర్వేషన్ పాటించాలి

**కర్నూలు విద్య, మే 19, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల పదోన్నతుల్లో రూల్ అఫ్ రిజర్వేషన్ పాటించాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు,జిల్లా అధ్యక్షులు జి భాస్కర్ జిల్లా విద్యాశాఖాధికారిని కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగానే ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు పదోన్నతుల్లో అవకాశాలు కోల్పోతున్నారన్నారు. 98 డీఎస్సీ ఉపాధ్యాయుల నియమకాల్లో అధికారులు అడ్డుగోలుగా వ్యవహారించడంతో రాజ్యాంగ బద్దంగా వచ్చిన రిజర్వేషన్ ఫలాలు అణగారిన వర్గాలకు అందకుండా అధికారులే కీలకపాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పదోన్నతుల్లో రూల్ అఫ్ రిజరే ్వషన్ పాటించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విలీనమైన ఎయిడెడ్ ఉపాధ్యాయులకు బదిలీలకు అవకాశం కలి ్పంచాలన్నారు.

## అసుపత్రుల బకాయిలు చెల్లించి
## ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగించాలి

**నంద్యాల హాస్పటల్, మే 19, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అసుపత్రులకు చెల్లించాల్సిన బకాయిలన్ని చెల్లించి ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగేలా చూడాలని సిపిఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రుల బకాయిల విడుదల విషయంలో ఏపీ సర్కార్ ఇచ్చిన హామిని నేరవేర్చకపోవడంతో తప్పని సరి పరిస్థితుల్లో ఈసేవలు నిలిపివేసినట్లు అసుపత్రుల అసోసియేషన్ తెలిపిందన్నారు. దీంతో మే 19వ తేది నుండి అన్ని సేవలు నిలిపివేస్తున ్నట్లు ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల నెట్‌వర్కు ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చిందన్నారు. అసోసియేషన్ లెక్కల ప్రకారం ప్రభుత్వ బకాయిలు రూ.2 వేల కోట్లకు పైగా వున్నట్లు తెలుసో ్తందన్నారు. ఇలాంటి సందర ్భంలో ఆరోగ్యశ్రీ సేవలు అందించడం తమ వల్ల కాదని అసోసియేషన్ తెల్చిచెప్పిందని ఆయన తెలిపారు. ఈక్రమంలోనే రేపటి నుండి ఏపీలో ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోనున్నాయన్నారు. దీంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందన్నారు. ఈసమస్యను పరిష్కరించడానికి తక్షణమే ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు.

## ఉపాధి హామిపనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**గూడూరు, మే 19, ప్రభాతవార్త :** గూడూరు మండలంలో ఆయా గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామి పనులల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని గూడూరు ఎంపిడివో మాధవీలత హెచ్చరించారు. శుక్రవారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో మాధవీలత ఉపాధి నిర్వహణా అధికారులతో ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. గ్రామలలో వలసల నివారణకు తాము ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామంలో 4వేల మంది కూలీలకు పనులు చూపించాలన్నారు.

## ఉపాధ్యాయ పదోన్నతుల గందరగోళాన్ని నివారించండి

**కర్నూలు విద్య, మే 19, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలపై ఉండే గందరగోళాన్ని తక్షణమే నివారించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్ తిమ్మన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం నగరంలోని సలాం ఖాన్ ఎస్టీయు భవన్ నందు ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలపై సమీక్ష సమావేశం జిల్లా అధ్యక్షులు గోకారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పదోన్నతులపై మీనమేశాల లెక్కవేస్తు ఉత్తుత్తి పదోన్నతులతో ఉపాధ్యాయులను మోసం చేస్తుందని దీని వల్ల విద్యారంగం నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పదోన్నతి కౌన్సిలింగ్ మాన్యువల్ విధానంలో జరుగుతున్నందువల్ల ప్రస్తుతం అయిష్టత వ్యక్తి కరణ పత్రాన్ని తీసుకోవాల్సిన అవసరం లేదని కౌన్సిలింగ్ సమయంలోనే అందుబాటులో ఉన్నటువంటి ఖాళీల అధారంగా ఉపాధ్యాయులు వారి యొక్క ఇష్టఇష్టాలను వ్యక్తం చేస్తారని తెలిపారు. బదిలీల విషయంలో ప్రభుత్వం ఉపాధ్యాయులందరికి న్యాయం జరిగే విధంగా సమగ్రమైన ఉత్తర్వులు రూపొందించాలని పేర్కొన్నారు. 34 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పిస్తామన్న ప్రభుత్వం ఎన్నికలయ్యాక మాట తప్పిందని కేవలం 4 వేల మందికి మాత్రమే అని చెప్పడాన్ని ఖండిస్తున్నామన్నారు. అన్ని జిల్లాల విద్యాశాఖాధికారులు ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం నిర్వహించేవిధంగా ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంఒల జిల్లా ప్రధాన కార్యదర్శి టి కే జనార్ధన్, సీనియర్ నాయకులు పిసిహెచ్ పాలయ్య, జి నాగరాజు, రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ సయ్యద్ ముదసిర్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## బైకు ప్రమాదంలో వ్యక్తి మృతి

**తుగ్గలి,మే 19,ప్రభాతవార్త :** మండల పరిధిలోని జి ఎర్రగుడి గ్రామానికి సమీపాన బుధవారం రాత్రి సమయంలో బైక్ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో తుగ్గలి గ్రామానికి చెందిన పందికోన రాజు(35)అనే వ్యక్తి బైక్‌పై నుండి అదుపుతప్పి కిందపడి మృతిచెందాడు. మృతుడు తన పని ముగించుకుని తుగ్గలికి వెళ్తుండగా మార్గమద్యలో తన బైక్‌కు కుక్కలు అడ్డ రావడంతో వాటిని తప్పించబోయి అదుపుతప్పి కిందకు పడ్డాడని ఈ ప్రమాదంలో పందికోన రాజు తలకు తీవ్ర గాయాలు కావడంతో మృతిచెందడం జరిగిందని స్థానికులు తెలిపారు. మృతునికి భార్య,ఒక కూతురు,ఒక కుమారుడు ఉన్నారు. దీంతో మృతుడి కుటుంబంలో తీవ్ర విషాదచాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని జొన్నగిరి పోలీసులు తెలిపారు.

## రాయితీ విత్తనాలను రైతులు వినియోగించుకోవాలి

**మంత్రాలయం,మే 19,ప్రభాతవార్త:** ఈ ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వం మంజూరు చేసే రాయితీ విత్తనాలను రైతులు వినియోగించుకోవాలని మండల వ్యవసాయాధికారి గణేష్ అన్నారు.శుక్రవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రభుత్వం వేరుశనగ విత్తనాలను 40 శాతం రాయితీ,పిల్లిపెసర,జీలుగ విత్తనాలు 50 శాతం రాయితీపై అందిస్తున్నట్లు తెలిపారు.మండలానికి 50 క్వింటాళ్ళ వేరుశనగ,4 క్వింటాళ్ళ పిల్లిపెసర,8 క్వింటాళ్ళ జీలుగ విత్తనాలు ప్రభుత్వం కేటాయించినట్లు చెప్పారు.ఈ విత్తనాలు అవసరమయిన రైతులు ఆయా గ్రామాల్లో ఉన్న రైతుభరోసా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు.విత్తనాల నమోదుకు రైతులు పొలం పాస్‌బుక్కు,ఆధార్‌కార్డు,మొబైల్ తీసుకొని వెళ్ళాలన్నారు.వేరుశనగ విత్తనాలు అసలుధర రూ.2970 కాగా రాయితీ రూ.1116 పోను రైతులు రూ.1674 చెల్లించి తీసుకోవాలన్నారు.జీలుగ అసలుధర రూ.790 కాగా రాయితీ రూ.395 పోను రైతులు రూ.485 చెల్లించి తీసుకోవచ్చన్నారు.అదేవిధంగా పిల్లిపెసర అసలుధర రూ.970 కాగా రాయితీ రూ.485 పోను రైతులు రూ.485 చెల్లించి విత్తనాలు తీసుకోవాలని తెలిపారు.కాబట్టి మండలంలోని ఆయా గ్రామాల రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోఏఈఒ నరసింహుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎపి.మోడల్‌స్కూల్‌లో ఇంటర్‌మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం ధరఖాస్తుల స్వీకరణ - ప్రిన్సిపాల్ సుజన

**పగిడ్యాల, మే 19, ప్రభాతవార్త** పగిడ్యాల ఎపి మోడల్‌స్కూల్ జూనియర్ కాలేజిలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో విద్యార్థులు ప్రవేశం కొరకు అన్‌లైన్ ద్వారా ఎంపిసి, బైపీసి, ఎంఈసి, సీఈసి గ్రూపులలో ఉచిత విద్యపొందగోరు విద్యార్థుల నుండి దరఖాస్తులను ఈనెల 22 నుండి జూన్ 7వతేదీవరకు స్వీకరిస్తున్నట్లుపగిడ్యాల మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ సుజన తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ప్రిన్సిపాల్ సుజన మాట్లాడుతూ మోడల్‌స్కూల్‌లో బోధనా మాధ్యం ఆంగ్లంలో ఉంటుందన్నారు. మోడల్‌స్కూల్, జూనియర్‌కళాశాలలో విద్యనభ్యసించుటకు విద్యార్థుల నుండి ఎటువంటి ఫీజులు వసూలు చేయమన్నారు. జిల్లాలోని ప్రభుత్వంలేక ప్రభుత్వం గుర్తింపు పొందిన పాఠశాలలో 10వ తరగతిలో ఉత్తీర్ణులైన పగిడ్యాల మండల పరిధిలోని విద్యార్థులు అన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలన్నారు. అన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చనీ, లేనిచో నేరుగా ఎపి మోడల్‌జూనియర్ కళాశాలలో దరఖాస్తులు అందజేయవచ్చన్నారు. దరఖాస్తు రుసుము ఓబిసీ, బీసీ, ఈడబ్ల్యూఎస్‌లకు రూ. 200లు ఎస్సీ,ఎస్టీలకు రూ. 150లు చెల్లించాలన్నారు. 10వతరగతి మార్కులమెరిట్ ద్వారా రిజర్వేషన్ ప్రకారం సీట్లుకేటాయించడం జరుగుతుందన్నారు. దూరప్రాంతాలకు చెందిన విద్యార్థినీలకు మాత్రం హస్టల్‌వసతి వుంటుందన్నారు.2022-23 విద్యాసంవత్సరానికి గాను నిర్వహించిన ఇంటర్మీడియెట్ ఫలితాల్లో ఏపిమోడల్‌స్కూల్ విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణతసాధించారనీప్రిన్సిపాల్ సుజన తెలిపారు.

## వైకాపా దుర్మార్గ పాలనకు ముగింపు పలకాలి

**పత్తికొండ,మే 19,ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైకాపా దుర్మార్గ పాలనకు ముగింపు పలకాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తిమ్మయ్య చౌదరి అన్నారు. పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జ కెఈ శ్యాంకుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షసపాలన కొనసాగుతుందన్నారు. రాబోయే 2024ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రాబోవు ఎన్నికల్లో పత్తికొండలో తెదేపా జెండా ఎగరడం ఖాయమన్నారు. అనంతరం పత్తికొండ నియోజకవర్గంలో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో నమోదైన ప్రజా సమస్యల నివేదికలను జిల్లా పార్టీ కార్యాలయానికి సీనియర్ నాయకులు తిమ్మయ్య చౌదరి జెండా ఊపి తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుట్టుచప్పుడుగా దేవాలయ భూములకు వేలంపాటలు

**కర్నూలు రూరల్,మే 19,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉల్చాల గ్రామంలో దేవాలయ మాన్యం భూములకు ఎటువంటి సమాచారం లేకుండ గుట్టుచప్పుడుగా వేలంపాటలు నిర్వహించారని సర్పంచ్ విద్యాసాగర్ మండిపడ్డారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉల్చాల గ్రామ సర్పంచ్‌గా తనకు దేవాదాయ శాఖ అధికారులు ఈ తేదీన, ఈ వారం,ఈ సమయాన,ఈ స్థలంలో దేవుని మాన్యం భూములు వేలంపాటలు వేస్తున్నామని తనకు సమాచారం ఇవ్వడం కానీ..నా దృష్టికి తీసుకురావడం కానీ..నన్ను కలవడం కానీ..జరగలేదన్నారు. గ్రామ సర్పంచ్‌కే తెలియకుండ గ్రామంలో ఉన్న దేవుని మాన్యం భూములు దేవాదాయ శాఖ అధికారులు గుట్టుచప్పుడు కాకుండ వేలంపాట వేయడంలో ఏదో గూడుపుఠాణి జరిగిందని గ్రామస్తులు తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. కావున గ్రామంలో సమాచారం లేకుండ గ్రామానికి సంబంధించిన దేవాలయ మాన్యం భూములు వేలం వేయడం తీవ్రంగా ఖండించారు. ముందుగా సమాచారం ఇచ్చి దేవాలయ భూములు మరొకసారి వేలంపాట నిర్వహించి గ్రామంలోని ప్రజలు వేలంపాటలో పాల్గొనే విధంగా దేవాదాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## ఉద్యమ నిర్మాతగా సుందరయ్య వారసత్వాన్ని కొనసాగిద్దాం

**హొళగుంద,మే 19,ప్రభాతవార్త :** ఉద్యమ నిర్మాతగా పుచ్చలపల్లి సుందరయ్య వారసత్వాన్ని కొనసాగిద్దామని సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్,సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు,సీనియర్ నాయకులు సురన్నలు అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం నందు పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ 38వ వర్ధంతి వర్గ పోరాటాలు ప్రజా పోరాటాలు పెంపొందించడం,కార్మిక కర్షక ఐక్యత,పాలక వర్గాలకు వ్యతిరేకంగా పోరాటం,బూర్జువా భూస్వామ్య రాజ్యం శ్రామికవర్గంపై సాగించే నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాటం ఇవన్నీ కూడా ఆ విధమైన క్రమశిక్షణ గల పార్టీపైనే ఆధారపడి ఉంటాయన్నారు. 1964నుంచి 1976వరకు ఆయన సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శిగా భాధ్యతలు నిర్వహించిన 12ఏళ్ల కాలంలో ఈ లక్ష్యసాధనకై ఆయన కృషి చేశారన్నారు. సరైన మార్క్సిస్టు,లెనినిస్టు మూలసూత్రాల ప్రాతిపదికన అలాంటి పార్టీ నిర్మాణం కోసం మన సుందరయ్య వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నారు. మన దేశ కమ్యూనిస్టు ఉద్యమ ప్రసిద్ధ నేతల్లో పుచ్చలపల్లి సుందరయ్య ఒకరన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీలు హంపయ్య,నాగప్ప,ఈరన్న,అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## నాడు నేడు పనుల్లో నిర్లక్ష్యం తగదు

**ఉయ్యాలవాడ, మే 19, ప్రభాతవార్త:** ఉయ్యాలవాడ మండలంలోని ఎమ్మార్సీ భవనంలో శుక్రవారం మనబడి నాడు నేడు కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఉపాధ్యాయులతో ఎంఇఒ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఉయ్యాలవాడ మండలం వెనకబడి ఉందని ఆమె ప్రధానోపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో 17 పాఠశాలకు 9 రకాల పనులకు సంబంధించి మౌలిక వసతులు కల్పించేందుకు రూ.1.85 కోట్లు నిధులు మంజూరయ్యాయని వీటిలో రూ.14 లక్షల పనులు మాత్రమే చేశారని ఇందులో భాగంగా మాయలూరు, ఉయ్యవాడ వెనకబడి ఉన్నాయని ప్రధానోపాధ్యాయులను హెచ్చరించారు. ఈపనులను జూన్ 12 లోపల పూర్తిచేయాలని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో ఏఈ, ప్రధానోపాధ్యాయులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

## రజకులకు రాజకీయ రిజర్వేషన్లు కేటాయించాలి

**నంద్యాల హాస్పటల్, మే 19, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రజకులకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో జనాభా ప్రాతిపదిక ప్రకారం 10 శాతం రిజర్వేషన్లను కల్పించాలని తెలుగుదేశం పార్టీ చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఏపీ రజక ఎస్సీ సాధన చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు నందవరం శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేషను అత్యంత ప్రతిష్టాత్మకంగా యువగళం పాదయాత్రలో 11 ప్రధాన డిమాండ్లతో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏపీ రజక ఎస్సీ సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని, రజకులకు 50 సంవత్సరాలకే వృద్ధాప్య ఫించన్ ఇవ్వాలని, రజకులకు ప్రతిజిల్లాలో రజక కమ్యూనిటీ హాల్‌ను నిర్మించాలని, రజక నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రూ.7500లు ఇవ్వాలని, విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలను ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో దోబీ పోస్టులు కేటాయించి ప్రభుత్వ జీతాలు కేటాయించాలని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ మన ప్రభుత్వం వచ్చిన వెంటనే మీ హామిలు నేరవేరుస్తామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో రజక ఎస్సీ సాధన చైతన్యసమితి నాయకులు జూటూరు వెంకటేశ్వర్లు, డి చిన్న కొర్రపోలూరు నాగరాజు, డి శ్రీనివాసులు, నీలం నాగరాజు, ఎంవి రమణ, ఆల్వకొండ మద్దిలేటి, సి రామమద్దిలేటి, బాల్కొండ హాల్ ఆంజనేయులు, వేముల పాటి నరసింహ, నందవరం మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

**హాలహర్వి,మే 19,ప్రభాతవార్త :** మండలంలోని ఆయా గ్రామాల్లో జగనన్న కాలనీలో ప్రభుత్వం మంజూరు చేసిన గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని హౌసింగ్ పిడి వెంకటనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని చింతకుంట,గూళ్యం గ్రామాల్లో ఆయన పర్యటించారు. జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇళ్ల లేని నిరుపేదలను గుర్తించి వారికి స్థలంతో పాటు ఇళ్ల మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.1లక్ష80వేల నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. హాలహర్వి మండలంలో 832గృహాలు మంజూరు చేయడం జరిగిందని అందులో 151గృహ నిర్మాణాలు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. 290గృహాలు నిర్మాణం ఉన్నాయని అలాగే మిగతా 432గృహాలు ఆయా గ్రామాల్లో గృహ నిర్మాణాల కోసం కాంట్రాక్టర్లకు అప్పగించడం జరిగిందని ఆయన తెలిపారు. కావున లబ్దిదారులు గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు. అలాగే సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,హౌసింగ్ అధికారులు గృహ నిర్మాణాలు వేగవంతమయ్యేలా లబ్దిదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. కాంట్రాక్టర్లు గృహ నిర్మాణంలో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. గృహ నిర్మాణాలు పూర్తయిన లబ్దిదారులకు బిల్లులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈయన వెంట హౌసింగ్ డిఈ ఆదినారాయణ,తహశీల్దార్ మల్లికార్జున స్వామి,హౌసింగ్ వర్క్‌ఇన్‌స్పెక్టర్ శరణ బసవ తదితరులున్నారు.

## పీడిత ప్రజల ప్రియతమ నేత సుందరయ్యకు ఘన నివాళులు

**దేవనకొండ,మే 19,ప్రభాతవార్త :** నిరంతరం అట్టడుగు వర్గాల అభ్యున్నతికై,భూమి,భుక్తి కోసం విముక్తి కోసం పోరాడిన పుచ్చలపల్లి సుందరయ్యకు అణగారిన వర్గాల సమస్యలపై ఉద్యమించడమే నిజమైన నివాళి అని సిపిఎం జిల్లా నాయకులు బి వీరశేఖర్ అన్నారు. శుక్రవారం పుచ్చపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా స్థానిక సిఐటియు కార్యాలయం నందు సిపిఎం ఆద్వర్యంలో ఆయనకు ఘన నివాళులర్పించారు. ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు నాగేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముందుగా సుందరయ్య చిత్రపటానికి వీరశేఖర్,నాగేష్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరశేఖర్ మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలోనూ మరియు భూస్వామ్య,పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా భూమి కోసం,భుక్తి కోసం,వ్యక్తి కోసం విరోచిత పోరాటాలు నిర్వహించి వేల ఎకరాల భూములు పేదలకు పంచిన చరిత్ర సుందరయ్యదన్నారు. సుందరయ్య స్పూర్తితో నేడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమిద్దామన్నారు. సమసమాజమే లక్ష్యంగా సుందరయ్య కన్న కలలను నిజం చేసినందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. వెనుకబడిన దేవనకొండ మండల సమగ్ర అభివృద్ధి కొరకు సాగు,తాగునీరు మౌలిక సదుపాయాలను సిపిఎం పార్టీ చేసే ఉద్యమాలకు ప్రజలంతా కలిసి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మరియు ప్రజాసంఘాల నాయకులు రంగన్న,కాంతయ్య,బండ్లయ్య, మహేష్,లింగన్న,రంగడు,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలకై పోరాడుదాం

**ఆలూరు,మే 19,ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలకై పోరాడుదామని సిపిఎం సీనియర్ నాయకులు కెపి నారాయణస్వామి,మండల కార్యదర్శి షాకీర్‌లు అన్నారు. శుక్రవారం స్దానిక జ్యోతిబసు భవన్‌లో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్థంతి నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమీర్ హైదర్ ఖాన్ స్పూర్తితో సుందరయ్య కమ్యూనిస్టు పార్టీలో చేరాడని 1930తర్వాత అమీర్ హైదర్ ఖాన్ అరెస్టు అనంతరం దక్షిణాదిలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించే భాద్యతను పార్టీ కేంద్ర కమిటీ సుందరయ్యకు అప్పగించిందన్నారు. ఈ సమయంలోనే కేరళకు చెందిన నంబూద్రిపాద్,కృష్ణపిళ్లై వంటి నాయకులు కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ నుండి కమ్యూనిస్టు పార్టీలోకి మారారన్నారు. సుందరయ్య ఆంధ్ర ప్రాంతంలో కమ్యూనిస్టు శాఖను ప్రారంభించి ఇతర రాష్ట్రాల్లో కమ్యూనిస్టు శాఖల ప్రారంభానికి కూడా స్పూర్తినిచ్చాడన్నారు. సుందరయ్య మరణించే సమయానికి ఏపిలో పార్టీ సాధారణ కార్యదర్శి,కేంద్ర కమిటీ సభ్యుడుగా పని చేశాడన్నారు. రైతులు,శ్రామిక వర్గం హక్కులకై నిస్వార్థంగా పోరాటాలు చేసి హక్కులను సాధించిన నేత పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. అలాంటి నాయకుడి స్పూర్తితో ప్రతిఒక్కరు పార్టీ కోసం,ప్రజల కోసం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగరాజు,శేఖర్, మైనా,శేఖున్‌బీ,గోవర్థన్,విఠల్,దేవరాజు,ఈరన్న తదితరులున్నారు.

## కర్ణాటక సిఎం సిద్ధరామయ్యకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**ఆదోని రూరల్,మే 19,ప్రభాతవార్త :** నేడు కర్ణాటక ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న సిద్దరామయ్యకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ నీలకంఠప్ప,నాయకులు శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. కర్ణాటక రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించి నేడు కర్ణాటక ప్రభుత్వ ముఖ్యమంత్రిగా సిద్దరామయ్య,ఉప ముఖ్యమంత్రిగా డికె శివకుమార్‌లను ఎన్నుకోవడంతో ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. సిద్దరామయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజలను సంక్షేమ పథంలో నడిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్-కర్ణాటక సరిహద్దు ప్రాంతాలను అభివృద్ధి దిశలో సహకరిస్తారని ముఖ్యంగా కర్నూలు జిల్లా ఆదోని,ఆలూరు,మంత్రాలయం నియోజకవర్గం కర్ణాటక సరిహద్దు గ్రామాలపై దృష్టి సారించి రాకపోకలపై రహదారులను మెరుగుపరిచి నిర్మించాలని కోరారు. రైతులకు పంటలకు సాగునీరు అందించేలా కృషి చేస్తారని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు దిలీప్‌దోకా,రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి మారుతిరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయినాథ్,యువజన నాయకులు దేవిశెట్టి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న విదేశీ విద్యాపథకానికి ధరఖాస్తులు ఆహ్వానం

**నంద్యాల విద్య, మే 19, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా యందలి ఎస్సీ కులానికి చెందిన విద్యార్థిని విద్యార్థులందరు జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం కింద అర్థికసాయం పొందేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్సీ సంక్షేమం సాధికారిత అధికారి చింతామణి శుక్రవారం తెలిపారు. ఈపథకం కింద అంతర్జాతీయ యూనివర్శిటిల్లో మొదటి 50 స్థానాల్లో వున్న విద్యాసంస్థల్లో పిజి, పిహెచ్‌డి, ఎంబిబిఎస్ చదువుకోవడానికి అర్హత పొందిన విద్యార్థులు ఈ పథకానికి అర్హులు. క్యాలిఫై కోర్సులో 60 శాతం మార్కులు, తత్సమాన గ్రేడ్ వున్న విద్యార్థులు ఈపథకానికి అర్హులు. ఎంబిబిఎస్‌లో చేరాలనుకునే విద్యార్థులు నీట్ పరీక్షలో అర్హత పొంది ఉండాలి.కుటుంబం యొక్క సంవత్సర ఆదాయం రూ.8 లక్షలకు మించరాదు. వయస్సు 35 సంవత్సరాలకు మించరాదు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ఫీజు మంజూరు చేయబడును. ఈపథకానికి అర్హులైన అభ్యర్థులు జూన్ 10వ తేదిలోపల జన్మభూమి వెబ్‌సైట్ నందు నమోదుచేసుకోవాలని సూచించారు. వివరాలకు నంద్యాల జిల్లాలోని ఎస్సీ సాధికారిత కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## ఘనంగా అమావాస్య పూజలు

**హాలహర్వి,మే 19,ప్రభాతవార్త :** మండలంలోని గూళ్యం గాదిలింగేశ్వర స్వామి,బాపురం బసవేశ్వర స్వామి దేవాలయాల్లో శుక్రవారం అమావాస్య సందర్భంగా పూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వాముల వారికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం,పాలాభిషేకం,గణపతి పూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం స్వాముల వారికి మంగళారతులు, నందికోలు,పల్లకి ఊరేగింపు తదితర ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అమావాస్య పురస్కరించుకుని గాదిలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆలయ పూజారిలు తెలిపారు. పూజా కార్యక్రమాలకు కర్ణాటక నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తుల కోసం ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## యువగళము యాత్రను విజయవంతమే చేద్దాం భూమా సత్తా చాటుదాం-భూమా



**దొర్నిపాడు(కోవెలకుంట్ల),మే 19,ప్రభాతవార్త :** రాష్ట్రంలో అరాచకపు పాలనలను అంతము చేయడానికి మన నేత నారాలోకేష్ చేపట్టిన యువగళం యాత్రను విజయం చేసి భూమా కుటుంబము అంటే ఏమిటి చూపిద్దామని యువ నేత భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి కోరారు. శుక్రవారము మండల కేంద్రమైన దొరిప్నాడు లో మాజీ యంపిపి భూమా బ్రహ్మనందరెడ్డి అద్యక్షతన తెలుగు దేశం పార్టి కార్యకర్తల సమవేషము నిర్వహించారు ఈ సమావేషములో సర్గీయ భూమా నాగిరెడ్డి కుమారుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి మాట్లాడుతూ వైసిపి పాలనకు చమరగీతము పాడగానికి మన నాయకుడు లోకేష్ చేపట్టిన యువగళము యాత్ర మన అళ్లగడ్డ నియోజక వర్గంలోని అదివారము రాత్రి ప్రవేషిస్తుందని చెప్పారు. బనగానపల్లె నియోజక వర్గంగోని కంపమల్ల మెట్ట వద్దను మనము స్వాగతము పలుకాలని కోరారు. ఇందులో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు స్త్రీ,పురుష బేదము లేకుండా యాత్రలో పాల్గొని మన కుటుంబము యొక్క పేరును ఎప్పటి లాగే నిలిబెట్టాని కోరారు. కంపమల్ల మెట్ట దాటిని తర్వాత రెండు కిలో మీటర్ల దూరము రాత్రి బస ఉంటుందని అక్కడి మనము సోమవారము ఉదయం వెల్లి స్వాగతము పలుకాలని చెప్పారు. అక్కడి నుండి దొర్నిపాడుకు వచ్చి అక్కడి నుండి రామచంద్రాపురము, మీదుగా బాగ్యనగరు, చింతకుంట మీదుగా అళ్లగడ్డలోకి చేరుకుంటామని చెప్పారు. కావున మండలంలోని ప్రతి తెలుగు దేశం కార్యకర్త ఇది మన ప్రోగ్రాం ఖచ్చితంగా పాల్గొని రాబోవు ఎన్నికల్లో తెలుగు దేశం గెలిపించుకోవడానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలాగా శ్రమించాలని కోరారు. యాత్ర కర్నూలు జిల్లాలోకి ఎంట్రీ అయినప్పటినుండి మన నాయకురాలు అఖిలప్రియ యాత్రల్లోనడుస్తు వస్తున్నారని చివరకి మన నియోజక వర్గంలోకి వచ్చే సరిగి కుట్ర పన్ని కేసులో ఇరికించాలరని చెప్పారు.అమె అక్కడ ఉన్నా మీరందు నాకు వెంటిని ఉంటారని అశిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దొర్నిపాడు మాజీ సర్పంచు సిద్దానారాయణ, మాజీ సింగిల్ విండో అద్యక్షలు సిద్ది సత్యం అన్ని గ్రామాలనుండి నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

**మిడుతూరు, మే19, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన మిడుతూరులో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు ఫీల్డ్ అసిస్టెంట్ పొట్ట మధు గోపాల్ ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. రోజురోజుకు ఎండల తీవ్రత పెరగడంతో ఉపాధి కూలీలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఏపీఓ జయంతి ఆదేశల మేరకు ఉపాధి కూలీలకు ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగిందని ఫీల్డ్ అసిస్టెంట్ తెలిపారు.

## కర్ణాటక మద్యం విక్రేతల అరెస్టు

**క్రిష్ణగిరి, మే19(ప్రభాతవార్త):** మండల పరిధిలోని గ్రామాలలో అక్రమంగా కర్నాటక మద్యాన్ని తరలించి విక్రయిస్తున్న మండలంలోని సంగాల గ్రామానికి చెందిన కురువ నంద్యాల మద్దయ్య, అనంతపురం పట్టణానికి చెందిన రవికిరణ్, క్రిష్ణగిరి మండలంలోని ఎరుకలచెరువు గ్రామానికి చెందిన ఎరుకలి శ్రీను అనే వ్యక్తులు అరెస్టు చేసినట్లు ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కురువ నంద్యాల మద్దయ్య అనే వ్యక్తి అధికంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో అనంతపురం పట్టణానికి చెందిన రవికిరణ్‌ను పరిచయం చేసుకుని కర్ణాటకకు చెందిన టెట్రా ప్యాకెట్లను కారులో తీసుకుని వచ్చి కుమారుడు నంద్యాల మోహన్‌తో కలిసి క్రిష్ణగిరి, డోన్ సమీప గ్రామాలలో విక్రయించే వారని పేర్కొన్నారు. ఎరుకలచెరువు గ్రామానికి చెందిన ఎరుకల శ్రీను అనే వ్యక్తి ట్రెట్రా ప్యాకెట్లను కోనుగోలు చేయడానికి నంద్యాల మద్దయ్య వద్దకు వచ్చినట్లు సమాచారం రావడంతో ఆగవేలి, సంగాల గ్రామాల మధ్య ఉన్న నల్లేకోండ వద్ద బెంగుళూరు నుండి వచ్చిన టెట్రా ప్యాకెట్లను రవాణ చేస్తుండగా దాడులు నిర్వహించినట్లు వివరించారు. ఈ దాడులలో 4,230 కర్ణాటకకు చెందిన టెట్రా ప్యాకెట్లు, రెండు మోటర్‌సైకిళ్లు, ఒక కారును స్వాధీనం చేసుకుని ముద్దాయిలను కోర్టుకు హాజరు పరిచి రిమాండ్‌కు పంపామని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పోలీసు సిబ్బంది బిసి.నారాయణ, ఆంజనేయులు, రామక్రిష్ణ, వెంకటేశ్వర్లు, జయన్న తదితరులు పాల్గోన్నారు.

## ఖాదర్‌లింగస్వామి దర్గాలో సందడి చేసిన భక్తులు....

**- ఖాదర్‌లింగస్వామి దర్గాలో ప్రత్యేక ఫాతేహా**

**కౌతాళం, మే19, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన కౌతాళంలో కొలువుదీరిన ఖాదర్‌లింగస్వామి దర్గాలో శుక్రవారం అమావాస్య సందర్భంగా భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, తెలంగాణ తదితర రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు పాల్గొని పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. దర్గా పీఠాధిపతి సయ్యద్‌మున్నాపాషా మాట్లాడుతూ అమావాస్యకు దర్గాకు వచ్చిన భక్తులందరికీ తగు సౌకర్యాలు కల్పించామన్నారు. అలాగే బుధవారం ఉగాది సందర్భంగా దర్గాలో అనాది కాలం నుంచి వస్తున్న ఆచారాన్ని కుల మతాలకు అతీతంగా పంచాంగ పఠనం చేయడం జరుగుతుందన్నారు. భక్తుల రాకతో దర్గా ప్రాంగణం కిటకిటలాడింది.

## నేటి నుంచి శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి ఉత్సవాలు

**గడివేముల, మే19, ప్రభాతవార్త ;** మండలంలోని దుర్వేశి గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి ఉత్సవాలు ఈనెల 20, 21వ తేదీన నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దాదాపు 25 యేళ్ల అనంతరం నిర్వహిస్తున్న ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు గ్రామస్తులు ఏర్పాట్లు చేశారు. ఈనెల 20వ తేదీన శనివారం సాయంత్రం శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపు చేయనున్నారు. ఈ ఉత్సవాల ప్రారంభానికి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. లక్ష్మి చెన్నకేశవస్వామి ఉత్సవాల్లో భాగంగా 22వ తేదీన రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు నిర్వహిస్తామని, అలాగే 22న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

## పుచ్చలపల్లి సుందరయ్యకు ఘననివాళి

**బేతంచెర్ల,మే19,ప్రభాతవార్త:** కమ్యూనిస్ట్ యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం సీపీఎం దాని అనుబంధ కార్మిక సంఘాలు ఘనంగా నివాళులర్పించాయి.పట్టణంలోని సీఐటీయు కార్యాలయం నందు ఎల్లయ్య,వై.బి.వెంకటేశ్వర్లతోపాటు పలు కార్మిక సంఘాల నాయకులు సుందరయ్య చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.అలాగే ఆర్ఎస్ రంగాపురంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఈశ్వరయ్య,రహంతుల్లా,ఏపీ రైతు సంఘం నాయకులు వి.సుబ్బరాయుడు,పలువురు సీపీఎం నాయకులు,కార్మిక సంఘాల నాయకులు సుందరయ్య చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.బేతంచెర్ల పట్టణంలో సుందరయ్య వర్దంతి సందర్భంగా సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నగర పంచాయతీ కమిషనర్ రమేష్ బాబు ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది.ఆయా కార్యక్రమాల్లో పలువురు నాయకులు,కార్యకర్తలు,కార్మికులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు స్వయం ఉపాధితో ఎదగాలి

**చాగలమర్రి,మే19,ప్రభాతవార్త:** ప్రతిఒక్కరు ఎవరి మీద ఆధారపడకుండా స్వయం ఉపాధితో ఎదగాలని రాష్ట్ర వైసీపీ మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్ పిలుపునిచ్చారు.శుక్రవారం ఆయన చాగలమర్రి మెయిన్ బజారులోని ప్రదీప్ ఫోటోస్టూడియో పక్కన జేఎన్ఎం ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు ఎవరి మీద ఆధారపడకుండా తమ సొంత ఉపాధిని ఏర్పాటు చేసుకోవాలన్నారు.స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలని బ్యాంకులు కూడా యువతకు ఉపాధి కోసం రుణాలు ఇచ్చి ప్రోత్సాహించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫీ,వైసీపీ నాయకులు ముల్లా ఖాదర్ బాషా,ముల్లా ఇబ్రహీం,టపా సూపర్‌మార్కెట్ యాజమాని షరీఫ్,కిజర్,జాఫర్ అలీ,నజీర్,షంషీర్,మండల ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**అవుకు,మే19,ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని కుమ్మరిదిడ్డి వీధికి చెందిన ముదిగేడు బాలసుబ్బయ్య మరణించిన సంగతి తెలుసుకున్న బలిజ సంఘం సభ్యులు శుక్రవారం ఆయన భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయన్ని అందించారు.అవుకు బలిజ సంఘం కమిటీ ఆదేశాల మేరకు ప్రెసిడెంట్ కునుకుంట్ల రమణ సూచనల ప్రకారం ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బలిజ సంఘం సెక్రటరీ దంతెల రమణ,జాయింట్ సెక్రటరీ వేటూరి రమణ, ట్రెజరర్ జక్కా మధు,సలహాదారులు శనగల వెంకటేశ్వర్లు,గౌరవాధ్యక్షులు మామిళ్ల సుబ్బన్న,వైస్ ప్రెసిడెంట్ జానపాటి మెడికల్ ప్రసాద్,సెక్రటరీ వేణుగోపాల్,ఉమ్మడి జిల్లా సైనికదళం కన్వీనర్ గాజుల కృష్ణకుమార్,పోతుల మురళీ,ఎగ్జిక్యూటివ్ మెంబర్లు కునుకుంట్ల చిన్న కంబగిరిస్వామి,హరిప్రతాప్,బలిజ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట ; డీయస్పీ

**ఆదోనిటౌన్, మే19, ప్రభాతవార్త ;** పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపినట్లు డీయస్పీ శివనారాయణస్వామి శుక్రవారం విలేకరులకు తెలిపారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉండడంతో ముందుగా మైకును ఏర్పాటు చేయాలన్నారు. మెయిన్ రోడ్డులో ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయడంలేదని, వెంటనే వాటిని మరమ్మతులు చేయాలన్నారు. ప్రస్తుం 51 సీసీ కెమెరాలు ఉన్నాయని, అందులో కొన్నింటికి చిన్నచిన్న సమస్యలు వస్తే పరిష్కరించాలన్నారు. అలాగే ఎహక్వాలిటీ కలిగిన ఎనిమిది సీసీ కెమెరాలు నాలుగు పాయింట్ల వద్ద, బార్డర్ శివారు వద్ద ఎమ్మిగనూరు రోడ్డు, ఆస్పరి రోడ్డు, సిరుగుప్ప రోడ్డు, ఆలూరు రోడ్డు ఎంట్రాన్స్ వద్ద నాలుగు కెమెరాలను పెట్టేందుకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. కొన్నిచోట్ల వన్‌వే పెడుతున్ననమని, గతంలో ఎలా ఉన్నాయో వాటినే పున:రుద్ధరిస్తామన్నారు. రాత్రివేళల్లో పశువులను వదలకుండా చర్యలు తీసుకుంటామన్ననరు. ఇందుకు కమిషనర్ రఘునాథ్‌రెడ్డి స్పందిస్తూ చిన్నచిన్న సమస్యలను ఉంటే వాటిని పరిష్కరిస్తామన్నారు. నిధుల మంజూరుకు కౌన్సిల్ మీటింగ్‌లో చర్చించి నిధులు మంజూరయ్యేలా చూస్తామని చెప్పారన్నారు. గత వారంలో శ్రీనగర్‌లో జరిగిన దొంగతనాల కేసులు చేధించేందుకు విచారణ చేస్తున్నట్లు డీయస్పీ తెలిపారు.

## పత్తికొండకు రెగ్యులర్ తహసీల్దార్ నియమించండి

**పత్తికొండ,మే19,ప్రభాతవార్త:** పత్తికొండ రెవెన్యూ కేంద్రంలో రెగ్యులర్ తహసీల్దార్ లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు.పత్తికొండ డివిజన్ కేంద్రమైనప్పుడు నుండి రెగ్యులర్ తహసీల్దార్ లేకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నా ప్రభుత్వం,ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదు.నియోజకవర్గ కేంద్రంలోనే రెగ్యులర్ తహసీల్దార్ లేకపోతే పరిపాలన కుంటుపడుతుందన్నారు.పత్తికొండ తహీసల్దార్ కార్యాలయంలో ఆర్ఐతోపాటు రెగ్యులర్ తహసీల్దార్ లేకపోవడంతో వివిధ సమస్యల పై కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను తీర్చలేక సతమతమవుతున్నరన్నారు.ఇలాంటి నియోజకవర్గ కేంద్రం,రెవెన్యూ డివిజన్ పరిధిలో రెగ్యులర్ తహసీల్దార్ లేకపోతే పత్తికొండ తహసీల్దార్ కార్యాలయంలో అభివృద్ధికి ఆమాడదూరంలో ఉంటుందని ప్రజలు అంటున్నారు.తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ డివిజన్ కేంద్రమైనప్పటి నుండి ప్రోటోకాల్ పాటించడంలో అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు.పరిపాలన సక్రమంగా సాగాలంటే రెవెన్యూ కార్యాలయంలో రెగ్యులర్ ఉద్యోగులు లేకపోవతే పరిపాలన సక్రమంగా జరగదన్నారు.జిల్లా అధికారులు ఇప్పటికైనా పత్తికొండకు రెగ్యులర్ తహసీల్దార్‌ను,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ను నియమించాలని పత్తికొండ ప్రజలు కోరుతున్నారు.ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్లనే పత్తికొండకు రెగ్యులర్ తహసీల్దార్‌ను నియమించలేకపోతున్నరన్నారు.తక్షణమే రెగ్యులర్ తహసీల్దార్‌ను,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ను నియమించాలని పత్తికొండ ప్రజలు,ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

## కర్ణాటక మద్యం 4,320 టెట్రా ప్యాకెట్లు పట్టివేత

**-కారు,మోటర్ బైక్ స్వాధీనం -ముగ్గురు అరెస్టు..**

**-పట్టుబడిన మద్యం,వాహనాల విలువ రూ.9లక్షలు అంచనా..**

**క్రిష్ణగిరి,మే19,ప్రభాతవార్త :** క్రిష్ణగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో కర్ణాటక మద్యం ప్యాకెట్లు భారీగా పట్టుకున్నట్లు వెల్దుర్తి సిఐ యుగంధర్ తెలిపారు.ఈ సందర్భంగా క్రిష్ణగిరి పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఆయన ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మట్లాడుతూ మండలంలోని ఆగవేలి,సంగాల గ్రామాల మధ్య నల్లేని కొండ వద్ద బెంగుళూరు నుంచి కర్ణాటక మద్యం 4,320 టెట్రా ప్యాకెట్లు రవాణా అవుతున్నాయనే సమాచారంతో క్రిష్ణగిరి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి సిబ్బందితో కలిసి దాడి చేసి ముద్దాయిలను పట్టుకున్నారన్నారు.సంగాల గ్రామానికి చెందిన కురువ నంద్యాల మద్దయ్య డబ్బు సంపాదించాలనే అత్యాశతో అనంతపురం టౌన్‌కు చెందిన రవికిరణ్‌తో పరిచయం ఏర్పడి కర్ణాటక రాష్ట్రం నుంచి టెట్రా ప్యాకెట్లు తనతో కారులో తెప్పించుకొన్నాడన్నారు.తన కుమారుడు కురువ నంద్యాల మోహన్‌తో కలిసి క్రిష్ణగిరి మండలం,డోన్ చుట్టుప్రక్కల గ్రామాల్లో దొంగతనంగా ఎక్కువ రేటుకు అమ్ముతారన్నారు.ఈ టెట్రా ప్యాకెట్లు కొనేందుకు ఎరుకలిచెరువు గ్రామానికి చెందిన ఎరుకలి శ్రీను నంద్యాల మద్దయ్య వద్దకు రాగా ఆ విషయం తెలుసుకున్న ఎస్సై,సిబ్బంది దాడి చేశారన్నారు.ఈ దాడిలో వీరి వద్ద నుంచి టెట్రా ప్యాకెట్లు,కారు,రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు.వీటి విలువ దాదాపు రూ.9లక్షల రుపాయలు ఉంటుందన్నారు.వీరిని పట్టుకునేందుకు చాకచక్యంగా వ్యవహారించిన హెడ్‌కానిస్టేబుల్ బిసి.నారాయణ,కానిస్టేబుల్స్ ఆంజనేయులు,రామక్రిష్ణ, వెంకటేశ్వర్లు,జయన్నలను సిఐ,ఎస్సైలు ప్రత్యేకంగా అభినందించారు.

# ఎంపి అవినాష్‌రెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

**:- వార్తను కవర్ చేయడానికి వెళ్లిన వారిపై దాడి దుర్మార్గం**

**:- జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి - ఏపియుడబ్ల్యుజె డిమాండ్**

**ఆదోని,మే 19,ప్రభాతవార్త :** సిబిఐ వార్త కవరేజ్‌కు వెళ్లిన ఏబిఎన్,హెచ్‌ఎం టివి రిపోర్టర్స్,కెమెరామెన్స్‌పై దాడి చేసిన వారిని,దాడికి ప్రోత్సహించిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఏపిడబ్ల్యుజె నాయకులు మహాన్యూస్ రవికుమార్,సీనియర్ జర్నలిస్టు రామాంజనేయులు ఆంధ్రప్రభ,వెంకటేష్ ఆంధ్రజ్యోతి,రవికుమార్ సూర్య,రామాంజిలు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏపిడబ్ల్యుజె ఆద్వర్యంలో సబ్‌కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐ అధికారులు ఎంపి అవినాష్‌రెడ్డిని విచారణకు పిలవడం జరిగిందన్నారు. అయితే తన తల్లికి బాగాలేదని,విచారణకు హాజరు కాలేనని లాయర్లకు చెప్పి పులివెందులకు బయలుదేరారన్నారు. అయితే అవినాష్‌రెడ్డి పులివెందులకు వెళ్తున్నారా..?లేక ఇక్కడే ఉంటున్నారా..?అని తెలుసుకోవడం కోసం సిబిఐ ఆయనను వెంబడించారని దీంతో మీడియా ప్రతినిధులు కూడా అధికారులను ఫాలో కావడం జరిగిందన్నారు. అయితే ఇది గమనించిన ఎంపి అవినాష్‌రెడ్డి అనుచరులు ఏబిఎన్,హెచ్‌ఎంటివి వాహనాలను ఆపి వాటిని ధ్వంసం చేయడమే కాకుండ వీడియో జర్నలిస్టుల చేతిలో ఉన్న కెమెరాలు లాక్కొని ధ్వంసం చేయడం దారుణమన్నారు. అంతేకాక కెమెరాల ధ్వంసాన్ని అడ్డుకోబోయిన రిపోర్టర్స్‌పైన వీడియో జర్నలిస్టులపైన దాడి చేసి గాయపరచడం దుర్మార్గమన్నారు. మాజీ మంత్రి హత్య విషయమై ఏం జరుగుతుందని అనేది తెలుసుకోవడానికి ప్రతిఒక్కరు ఆసక్తి చూపిస్తున్నారని,ఈ నేపథ్యంలోనే రిపోర్టర్లు క్షణక్షణం ఈ కేసు దర్యాప్తును ఫాలో చేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే అవినాష్ కారణంతో పాటు జర్నలిస్టులు కూడా ఫాలో కావడం జరిగిందన్నారు. కానీ ఇది జీర్ణించుకోలేక వారిపై దాడి చేయడం భాదాకరమన్నారు. ఇది ప్రజాస్వామ్యంలో బావ ప్రకటన స్వేచ్చను హరించడమేనన్నారు. మీడియా ప్రతినిధులపైన దాడి



చేసిన వారిని,ప్రోత్సహించిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై హత్యాయత్నం కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో జర్నలిస్టులపై దాడులు,నిత్యకృత్యంగా మారాయని ఇది మంచిపద్దతి కాదన్నారు. జర్నలిస్టులపై దాడులకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## జైలు నుంచి ఆసుపత్రికి వెళ్లిన అఖిలప్రియ

### వైద్యం తర్వాత మళ్లీ జైలుకే వచ్చిన మాజీ మంత్రి

**జైలు వద్ద ఆమెను పరామర్శించిన మంచు మనోజ్ ఇతర కుటుంబ సభ్యులు**

**కర్నూలు, మే 19, ప్రభాత వార్త :** తెలుగుదేశం పార్టీ నేత మాజీ మంత్రి అఖిలప్రియ కర్నూలు మహిళా జైల్లో రిమాండ్ లో ఉన్న విషయం తెలిసిందే. కాగా రిమాండ్ లో ఉన్న ఆమెకు గురువారం రాత్రి చాతిలో నొప్పి వచ్చింది. దీంతో పోలీసులు ఆమెను కర్నూలు జనరల్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యం అందించిన వైద్యులు గుండె నొప్పి కాదని సాధారణ గ్యాస్టిక్ పేయిన్ అని నిర్ధారించి అందుకు తగిన మందులు ఇచ్చి పంపివేశారు. ఆమెను తిరిగి జైలుకు తీసుకొచ్చారు. అయితే ఆమెకు వైద్యం నిమిత్తం ఆస్పత్రిలో చేర్పించాలని నంద్యాల కోర్టులో పిటిషన్ వేశారు. అదే క్రమంలో ఆమెను విచారించాలని ఏవి సుబ్బారెడ్డి పై ఆమెతోపాటు ఆమె అనుచరులు చేసిన దాడి కి సంబంధించిన విషయాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది కావున ఆమెను కస్టడీకి ఇవ్వాలని నంద్యాల పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో నంద్యాల కోర్టులో అఖిలప్రియ వైద్యానికి సంబంధించి ఒకటి కస్టడీకి సంబంధించి మరొకటి రెండు పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఆ పిటిషన్లపై కోర్టు నిర్ణయం తీసుకోవలసి ఉంది

## జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలకు మోసం

**-7 సార్లు విద్యుత్‌చార్జీలు పెంచి ప్రజల నడ్డివిరిచారు.**



**కర్నూలు న్యూసిటి, మే 19, ప్రభాతవార్త:** జగన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేశారని టిడిపి జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు అరోపణలు చేశారు. కోతలు లేని కరెంటు అంటూ సాక్షి పత్రికలో సత్యదూరమైన వార్తను ప్రచురించి మరోసారి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలు మోసం చేసిందని కర్నూలు పార్లమెంటు అధ్యక్షులు సోమిశెట్టి అరోపించారు. ఈసందర్భంగా సోమిశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మేం అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజలపై విద్యుత్‌చార్జీల భారం పడకుండా చుస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత 7 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచారన్నారు. జగన్ పాలనలో ఏ సామాజికవర్గం కూడ సుఖంగా లేరని అన్ని వర్గాలపై ఏదోరకంగా వారిపై కక్ష సాధించారని అందోళన వ్యక్తం చేశారు. పరిపాలన చేత కాక రాష్ట్ర అర్ధిక వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యంచేసి రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ మార్చారని పేర్కొన్నారు. ఉద్యోగులకు కనీసం జీతాలు కూడ చెల్లించలేని దుస్థితి తీసుకువచ్చారన్నారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విద్యుత్ కోతలు లేవని విద్యుత్ ఉత ్పతి_్తలో రాష్ట్ర అవసరాలకే కాక ఇతర రాష్ట్రాలకు అందించేస్థాయిలో ఉండేదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సోమిశెట్టి నవీన్, చంద్రకాంత్, చంద్రకళాబాయి, హనుమంతరావు చౌదరి, అఖీల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ ధర్మపురి క్షేత్ర దేవాలయ నిర్మాణానికి ఎంపీ విరాళం



**కల్లూరు, మే 19, ప్రభాతవార్త:** కోడుమూరు పట్టణంలోని శ్రీ శ్రీ ధర్మపురి క్షేత్ర అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణం కోసం ఎంపీ సంజీవ్‌కుమార్ తన మూడు నెలల జీతం రూ.5 లక్షలు విరాళం ఇవ్వడం జరిగింది. ఈసంద ర్భంగా ఆయన దేవాలయ కమిటీ సభ్యులు, వైయస్ఆర్‌సీపీ నాయకులు పాలకుర్తి రమేష్, గ్రామ పెద్దల సమక్షంలో ఎంపీ తన విరాళాన్ని అందజే యడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వాలంటరీల సేవలకు పురస్కారాలు



**ఆస్పరి,మే 19,ప్రభాతవార్త :** ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడంలో కీలకపాత్ర పోషించి వారికి అందించిన సేవలకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పురస్కారాలు ఇస్తుందని జిల్లా కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర,మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మూలింటి రాధమ్మలు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక గ్రామ సచివాలయంలో ఈఓ రామాంజనేయులు అధ్యక్షతన వాలంటరీలకు శాలువా కప్పి ప్రసంశపత్రాలు అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 2019 ఆగస్టు 15న రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వాలంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టారన్నారు. జగనన్న ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. నాల్గవ ఏడాది వాలంటరీకి వందనం..సన్మానం.. కార్యక్రమం నిర్వహించామన్నారు. వాలంటరీలు ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని వారి సేవలు వెలకట్టలేనివని వాలంటరీ అంటే జగనన్న సైనికులు అని ఎన్నో సంక్షేమ పథకాలు,అభివృద్ది పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లడమే వాలంటరీల నైజం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ ఉద్యోగులు,వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

తంగరడోన వాలంటరీకి సేవావజ్ర పురస్కారం :- మండల పరిధిలోని తంగరడోన గ్రామ సచివాలయ కేంద్రంలో గ్రామ వాలంటరీగా పనిచేస్తున్న తలారి ఉమాదేవికి సేవావజ్ర పురస్కారం లభించినట్లు ఎంపిడిఓ రాధ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సేవావజ్ర పురస్కారం అందుకున్న తలారి ఉమాదేవికి,సేవారత్న పురస్కారాలు అందుకున్న కారుమంచి వాలంటరీ పొట్లపాడు మల్లికార్జున, శ్రీనివాసులు,ముత్తుకూరు వాలంటరీ పుష్పలత,బనవనూరు వాలంటరీ ఈడిగ కమల,ఆస్పరి వాలంటరీ వీరేష్‌లను శాలువా కప్పి ప్రసంశపత్రాలు అందచేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సేవా వజ్ర పురస్కారంతో పాటు ఐదు సేవారత్న అవార్డులు మండలానికి వచ్చినట్లు తెలిపారు. సేవా వజ్ర వాలంటరీకు రూ.30వేలు,సేవారత్న వాలంటరీకి రూ.20వేలు,సేవామిత్ర వాలంటరీకి రూ.10వేలు చొప్పున ప్రభుత్వం అందచేస్తుందని తెలిపారు.

## వాలెంటీర్ ప్రజలకు స్వచ్ఛంధ సేవకుడు



**నందికొట్కూరు,మే 19,ప్రభాతవార్త:** ప్రభుత్వం అంధించే సంక్షేమ పథకాలను వాలెంటీర్లు స్వచ్ఛంధ సేవకుడిగా సకాలంలో అందజేస్తు అందరి మన్ననలు పొందుతున్నారని మున్సిపల్ కమీషనర్ పి.కిషోర్, 2వ వార్డు కౌన్సిలర్ జాకీర్ హుశ్శేన్ తెలిపారు. శుక్రవారం స్తానిక జైకిసాన్ పార్కులో 2వ సచివాలయ పరిధిలోని వాలెంటీర్లను దుశ్శాలువాలు కప్పి సన్మానించి మెడల్స్, సర్టిఫికెట్లను అందజేసి నగదు బ్యాంక్ ఖాతాలలో జమచేయడం జరుగుతుందన్నారు.ఈ సంధర్భంగా కమీషనర్ మాట్లాడుతు వాలెంటీర్లను క్యాటగిరి వారిగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు సత్వరమే ప్రభుత్వం సేవలు అంధించేందుకు వాలెంటీర్లను నియామకాలు చేశారు. దీంతో గత నాలుగు ఏళ్ళు మీరు చేస్తున్న కృషి ఆర్షణీయమని, మీ సేవలు గుర్తించే సి.యం.అవార్డులు ప్రకటించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 21వ వార్డు మూలింటి లక్ష్మీదేవి, వాలెంటీర్లు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## హోంగార్డు కుటుంబాలకు అర్ధికసాయం




**నంద్యాల క్రైం, మే 19, ప్రభా తవార్త:** విధి ని ర్వహణలో అనా రోగ్యంతో మృతి చెందిన మోహన్ రెడ్డి ఈ రమేష్ కుటుంబాలకు జిల్లా ఎసీ ్ప రఘువీర్‌రెడ్డి అధ్వర్యంలో సహచర ఉద్యోగుల సహకారంతో ఒకొక్క కుటుంబానికి రూ.2 లక్షల చొప్పున మోహన్‌రెడ్డి సతీమణీ దీపిక, రమేష్ తల్లి ఈ కొండమ్మకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. హోంగార్డు కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. సహాయం అందించిన హోంగార్డులను ఈసందర్బంగా ఎస్పీ అభినందిం చారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎసీ ్ప రమణ, రిజర్వు పోలీస్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, హోంగార్డు ఇంచార్జీ తిరుపంరెడ్డిలు పాల్గ్గొన్నారు.

## సమయం, ప్రదేశం, ఎప్పుడు, ఎక్కడో చేబితే నేను రడీ.....నువ్వు రడీనా..

**- ఎమ్మెల్యేకు మాజీ ఎమ్మెల్యే సవాల్**




**నంద్యాల, మే 19, ప్రభాతవార్త:** విలేఖరుల సమావేశంలో అన్ని అబద్దాలు మాట్లాడుతూ నారా లోకేష్‌ను విమర్శించేస్థాయి నీకు లేదంటూ మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ భూమా బ్రహ్మానందరెడ్డి ప్రస్తుత ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డికి సవాల్ విసిరారు. శుక్రవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. సమయం, ప్రదేశం, ఎప్పుడు, ఎక్కడో చేబితే చర్చించేందుకు నేను రడీగా ఉన్నానని నువ్వు రడీయో కాదో మీ నాన్నను, మీ కౌన్సిలర్లను అడిగి చెప్పు అంటూ సవాల్ విసిరారు. సొంతగా నువ్వు నిర్ణయించుకోలేవు కదా అందుకే ఛాలెంజ్‌కు సిద్ధమయి రా అంటూ సవాల్ విసిరారు. నీపై నేను అరోపణలు, నాపై నువ్వు అరోపణలు వద్దు ప్రజల్లో తేల్చుకుందాం రమ్మాన్నారు. శిల్పాను ఉద్దేశించి ప్రెస్‌మీట్‌లో ఆత్మహత్య చేసుకున్న అబ్దుల్ సలాం, కానిస్టేబుల్ కుటుంబాలకు న్యాయం చేశానని చెప్పావు. ఆ రెండు కుటుంబాల సభ్యులు నువ్వు, నేను, ప్రజలు మీడియా ఎదుట న్యాయం జరిగిందో లేదో చర్చిద్దామా అన్నారు. నారా లోకేష్‌ను విమర్శించేస్థాయి నీది కాదంటూ ఎన్నికల్లో ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు డబ్బులు పంపిణి చేసే సంస్కృతి తెచ్చింది మీరు కాదా అంటూ ప్రశ్నించారు. సండే ఎమ్మెలే ్య అనే బిరుదు మేం ఇవ్వలేదు. మీ కార్యకర్తలే ఇచా ్చరు. నోటికొచ్చినట్లు మాట్లాడితే చుస్తు ఊరుకునేది లేదని పేరొ ్కన్నారు. ఈసవాల్‌ను స్వీకరించి సమయం తేది చెప్పాలని భూమా పేర్కొన్నారు.

## ప్రజా అభివృద్దే లక్ష్యం - ఎమ్మెల్యే శిల్పా



**బండిఆత్మకూరు, మే 19, ప్రభాతవార్త:** ప్రజా అభివృద్దే లక్ష్యమని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. బండిఆత్మకూరులో 103వ రోజు గడప గడప మన ప్రభుత్వ కార్యక్రమం చేపట్టారు. నాయకులు మాజీ ఎంపీపీ దేసు వెంకటరామిరెడ్డి, సర్పంచ్ సంధ్య, రాజంరెడ్డి సుజాతమ్మ, వైసీపీ నాయకులు రఘులు ఎమ్మెల్యే శిల్పాకు ఘనస్వాగతం పలికారు. అనంతరం గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అరాతీశారు. ప్రజలకు అందుతున్న లబ్ధి గురించి వివిస్తు ప్రభుత్వం ముద్రించిన బుక్‌లెట్‌లను లబ్దిదారులకు అందజేశారు.ఈసందర్బంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు తమ పార్టీకి చెందినవారికే సంక్షేమ పథకాలు అమలుచేసే పరిస్థితి ఉండేదని కానీ మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారు. కానీ ప్రతిపక్షాల ముఖ్య మంత్రిపై అసత్య అరోపణలు చేస్తున్నాయని వీటన్నింటిని ప్రజల గమని స్తున్నారని రాబోయే ఎన్నికల్లో వీరందరికి బుద్ధిచెబుతారని పేర్కొన్నారు. ఈకా ర్యక్రమంలో ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, ఏపీఎస్‌పిడిసిఎల్ డైరెక్టరు శశిక ళారెడ్డి, మండల కన్వీనర్ బారెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల యువ నాయకులు దిలీప్‌కుమార్‌రెడ్డి,నారాయణరెడ్డి, చిన్నసుబ్బారెడ్డి, ఎంపిటిసి పుల్లయ్య, సర్పంచ్ షబ్బీర్ అహమ్మద్, ఉప సర్పంచ్ రామలింగేశ్వర్‌రెడ్డి, ఎంపిడిఓ వాసుదేవ గుప్తా, హౌసింగ్ ఎఇ సుంకిరెడ్డి, ట్రాన్స్‌కో ఎఈ ప్రసాద్‌రెడ్డి, ఎపిఎం రాజశేఖర్‌రెడ్డి, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజకీయ నాయకుల మౌనమే రాయలసీమకు అన్యాయం

**- రాయలసీమ హక్కుల కోసం ఛలో ఢిల్లీ**

**- రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి**



**నంద్యాల క్రైం, మే 19, ప్రభాతవార్త:** రాజకీయ నాయకుల మౌనం వహించ డంతోనే రాయలసీమకు అన్యాయం జరుగుతుందని చెవుల్లో సీసం పోసుకున్నారని రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి రాయలసీమ నేతలపై నిప్పులు చెరిగారు. శు క్రవారం నంద్యా లలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాయలసీమ నేతల చేతగాని తనం రాయలసీమకు శాపంగా మారిందని తీరని అన్యాయం జరుగుతుందని అవేదన వ్యక్తం చేశారు. కర్నాటకలో అప్పర్‌భద్ర డ్యామ్ కడుతున్నా, సంగ మేశ్వరం వద్ద తీగెల వంతెన బదులు బ్రిడ్జికమ్ బ్యారేజ్ కోసం రాయలసీమ నాయకులు మాట్లాడకపోవడం దురదృష్టకరమన్నారు. రాయలసీమకు ప్రధాన శత్రువులు, రాజకీయ నాయకులు, సీని పరిశ్రమ అన్నారు. 52 నియోజకవర్గాల్లో సేవ్ రాయలసీమ పేరుతో సంతకాల సేకరణకు అందరు సహకరిస్తున్నారని ఇప్పటికి లక్ష మంది సంతకాలతో మద్దతు తెలిపారని వివరించారు. రాయలసీమలోని కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం జిల్లాలో ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని తీగల వంతెన ఏర్పాటు చేస్తే సెల్ఫీలు, సినిమా షూటింగ్‌లకు మాత్రమే పనికివస్తుందన్నారు. బ్రిడ్జికమ్ బ్యారేజ్ నిర్మిస్తే 60 టిఎంసిల నీరు నిల్వ చేస్తే రాయలసీమ ప్రాంత వాసులకు నీటి సమస్య ఉండదన్నారు. కర్నాటకలో అప్పర్ భద్ర డ్యామ్ నిర్మిస్తే రాయలసీమకు ఉరితాడులాంటిదని గమనించాలన్నారు. నాలుగు జిల్లాలు తెలంగాణలోని కొన్ని ప్రాంతాలు నష్టపోతాయన్నారు. న్యాయరాజధాని పేరుతో న్యాయవాదులనే మోసం చేసిన ఘనత ప్రభుత్వానికి దక్కిందన్నారు. త్వరలో రాయలసీమ గల్లి గల్లిలో జై రాయలసీమ నినాదాలు చేస్తామని ప్రతే ్యక రైళ్ళలో వేలాది మందితో త్వరలో ఢిల్లీకి ర్యాలీ చేపడతామని తెలిపారు. ఈసమావేశంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎంఎస్ నవీన్‌కుమార్, ఎంవి రమణారెడ్డి, గోపాల్ యాదవ్, నందకుమార్‌యాదవ్, శివప్రసాద్‌రెడ్డి, భీమవరం రామచంద్రారెడ్డి, మునగాల తూమ్ శివారెడ్డి, శ్రీలక్ష్మీ, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ళ నిర్మాణాల పురోగతిలో అధికారుల బాధ్యత కీలకం



**కర్నూలు, మే 19, ప్రభాతవార్త :** ఇళ్ళ నిర్మాణాల పురోగతిలో ఎంపీడీవోలు,హౌసింగ్ అధికారుల బాధ్యత కీలకం అని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు..శుక్రవారం ఎంపిడిఓలు, హౌసింగ్ ఇంజనీర్ లతో ఇళ్ళ నిర్మాణాల పురోగతి, ఉపాధి హామీ పనుల అమలు పై కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బిలో బేస్మెంట్ లెవెల్ నుండి బేస్మెంట్ లెవెల్ కు సంబంధించిన స్టేజ్ కన్వర్షన్ పనులలో ఎంపీడీవోల బాధ్యత కీలకమని, అదే విధంగా బేస్మెంట్ లెవెల్ నుండి కంప్లిషన్ స్థాయి వరకు సంబంధించిన స్టేజ్ కన్వర్షన్ పనులలో హౌసింగ్ అధికారుల బాధ్యత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. గత రెండు రోజులుగా జీరో చేసిన మండలాలు ఎక్కువగానే ఉన్నాయని, జీరో పురోగతి చూపించిన చిప్పగిరి, కోడుమూరు, హాలహర్వి, నందవరం మండలాల ఎంపీడీవో లు, హౌసింగ్ ఇంజనీర్ లను ఎందుకు పురోగతి సాధించలేదని కలెక్టర్ ప్రశ్నించారు.. లబ్దిదారులను మోటివేట్ చేశా మని, శనివారానికి పురోగతి చూపిస్తామని అధికారులు కలెక్టర్ కు వివరిం చారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి లేబర్ మొబిలైజేషన్ 100 శాతం కోసిగి మండలం చేసినప్పుడు ఇతర మండలాల్లో ఎందుకు 90శా తంలోనే ఆగిపోయాయని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. వచ్చే సోమ వారం నుండి ఖచ్చితంగా అన్ని మండలాలు 100 శాతం లేబర్ మొబిలై జేషన్ చేయాలని కలెక్టర్ ఎంపిడివో లను ఆదేశించారు. 90 శాతం కంటే తక్కువ లేబర్ ని మొబిలైజ్ చేసిన ఆదోని, కోడుమూరు మండల ఎంపిడిఓ లతో మాట్లాడుతూ వచ్చే వారానికి లేబర్ మొబిలైజేషన్ 100 శాతానికి తీసుకొని వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గోకు లం పేమెంట్ పనులకు సంబంధించి ఎమ్ బుక్ ఎక్స్పెండిచర్ పనులను ఫిజికల్ గా వెరిఫై చేయమని మండలాలకు ఆదేశాలు జారీ చేశామని, కొన్ని మండలాలు పూర్తి చేశారు ,ఇంకా పూర్తి చేయని ఆస్పరి, కోసిగి, కృష్ణగిరి, నందవరం, పత్తికొండ, పెద్దకడబూరు మండలాలు రెండు రోజుల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. టెలికాన్ఫరెన్సో హౌసింగ్ పిడి వెంకట నారాయణ, డ్వామా పిడి అమర్ నాథ్ రెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు -ఎమ్మెల్యే ఆర్థర్



**జూపాడు బంగ్లా, మే 19 ప్రభాతవార్త :** అర్హులైన వరందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. జూపాడుబంగ్లా మండలంలోని పారుమంచాల గ్రామంలోని కోట వీధిలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లేట్ అందజేశారు. అలాగే స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని అక్కడిక్కడే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి పథకాలు అందకపోతే తన ద ృష్టికి తెస్తే తప్పనిసరిగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. సిఎం జగన్ రాష్ట్రాభివ ృద్ధి కోసం ఆహర్నిశలు క ృషి చేస్తు న్నారన్నారు. అమ్మ ఒడి, విద్యాదీవెన, విద్యావసతి తదితర పథకాలను ప్రవేశ పెట్టారని కొనియాడారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. సిఎం జగన్ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అన్ని వర్గాల ప్రజలకు పథకాలను అందించి సంక్షేమ సార థిగా నిలిచారన్నారు. గత టిటిపి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు పొందా లంటే జన్మభూమి కమీటీలు ఒప ్పకుంటేనే వచ్చేవని. ప్రస్తుతం జగనన్న పాలనలో లబ్ధిదారులనే పథకాలు వెతుకుంటూ వస్తున్నాయని వివరించా రు. ఇలాంటి సుపరిపాలన దీర్ఘకాలంగా కొనసాగాలంటే మళ్లీ జగనన్నను సిఎంగా చేసుకోవాలన్నారు. ప్రతి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను తెలియజేస్తూ ,గత ప్రభుత్వానికి, వైఎస్ఆర్ ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలకు వివరించారు. ప్రజలు సంక్షేమ పథకాలతో సంత ృప్తికరంగా ఉన్నార న్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పుల్లయ్య యాదవ్,ఎంపి డిఓ మంజులావాణి, టౌన్ సిఐ విజయ భాస్కర్, ఈఓపిఆర్‌డి మణిమంజరి, ఇంజనీర్లు నాగేంద్ర, బషీర్,శ్రీనాథ్, ఎపిఎం అంబమ్మ, ఎపిఓ గౌరీబాయి, ఎంపిపి సువర్ణమ్మ, సర్పంచులు మాదవరం ప్రకాశం, బాలమ ద్దిలేటి, సొసైటీ చెర్మెన్ ఈదుల నారాయణరెడ్డి, వైకాపా నాయకులు దేవాసాయం, శివానందరెడ్డి జంగాల పెద్దన్న, కరుణాకరెడ్డి, ఉస్మాన్ భాష,క ృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వృద్దురాలిపై ఆవుల మంద దాడి

**జూపాడుబంగ్లా,మే 19,ప్రభాతవార్త:** జూపాడు బంగ్లా మండలంలోని పోతుపాడు గ్రామానికి చెందిన వెంకటలక్ష్మమ్మ అనే వృద్దురాలాపై ఆవుల మంద దాడి చేశాయి. శుక్రవారం గ్రామ సమీపంలోని మొక్కజొన్న పంటను ఆవులు మేస్తుండడంతో వాటిని వృద్దురాలు వాటిని పొలం నుండి బయటకు పంపించే ప్రయత్నంలో ఆమె చీర కాలుకు తగిలి కింద పడిపోయింది. దీంతో ఆవులు ఒక్కసారిగా ఆమెపై దాడి చేసి కొమ్ములతో తీవ్రంగా గాయపరిచాయి. ఆ సమయంలో గొర్రెల కాపరి చూసి ఆవుల మందను తరిమి వేయడంతో వృద్దురాలు ప్రాణాపాయం నుండి గాయాలతో బయటపడింది. ఆమెను చికిఇత్స నిమిత్తం జూపాడుబంగ్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు.

## నిజమైన ప్రభాతవార్త కథనం టిడిపిలో చేరిన వైకాపా నేత అంకిరెడ్డి



**ప్యాపిలి మే19(ప్రభాతవార్త):** ప్యాన్ వద్దు..సైకిల్ ముద్దు, సైకిలెక్కనున్న వైకాపా నేత..టిడిపిలో చేరనున్న ఎమ్పీటిసి సభ్యురాలు..వైకాపాలో కలకలం అన్న ప్రభాతవార్త నిజమైంది. బనగానపల్లె నియోజకవర్గంలోని కొలిమిగుండ్ల మండలంలోకి నారాలోకేష్ యువగళం పాదయాత్ర ప్రవేశించింది. డోన్ నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జీ ధర్మారం సుబ్బారెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి నాగేశ్వరరావుయాదవ్ ఆద్వర్యంలో ప్యాపిలికి చెందిన వైకాపా నేత మంత్రి బుగ్గనకు ముఖ్య అనుచరుడైన అంకిరెడ్డి, గౌసియాబేగం దంపతులతో సహా 300 మంది అనుచరులు శుక్రవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. బుగ్గనకు నమ్మిన బంటుగా అంకిరెడ్డి నందికోట్కూరు మునిసిపాలిటి కమీషనర్‌గా పని చేశారు. ఆయన భార్య గౌసియాబేగంగా 2014లో ప్యాపిలి సర్పంచ్‌గా గెలుపోందారు. ప్రస్తుతం ప్యాపిలి ఎమ్పీటిసిగా కోనసాగుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపాలో నమ్మకంగా పని చేసినప్పటికి తగిన గుర్తింపు లభించలేదని, అందువల్ల టిడిపిలో చేరామని, టిడిపి విజయానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా నారాలోకేష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో టిడిపి విజయానికి కృషి చేయాలని, టిడిపిలో చేరిన వారికి కూడ తగిన ప్రాధాన్యతను కల్పిస్తామని, నారాచంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ప్యాపిలికి చెందిన గడ్డం నవీన్, వార్డు సభ్యులు ఖాజావలి, బోయమెట్ట వెంకటేష్, లక్ష్మి రంగారెడ్డి, మంగలి శ్రీరాములు, కోటప్ప, గండికోట ఓబులేష్, కమతం బాలిరెడ్డి, బెస్త మల్లికార్జున, కాటినేని సత్యం, దిమ్మగుడి పుల్లారెడ్డి, ఆదిరెడ్డి, తిమ్మారెడ్డి, చిరంజీవి, తిరుమలరెడ్డి, పుట్టా సుంకప్ప, ఓబులపతి, శ్రీను, భాస్కర్, సాంబశివుడు, వెంకటరాముడులకు కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామక్రిష్ణ, మాజీ ఎమ్పీపి ఆర్ఇ.రాఘవేంద్ర, నియోజకవర్గ టిడిపి నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## చంద్రబాబు దిష్టి బొమ్మ దగ్ధం

**- బాబుపై నిప్పులు చెరిగిన ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్**



**కోడుమూరు, మే 19, ప్రభాతవార్త :** స్థానిక అంబేద్కర్ సర్కిల దగ్గర శుక్రవారం జగనన్న ఇళ్లపై విమర్శలు చేసిన ప్రతిపక్ష నేత బాబు చేసిన విమర్శలను తిప్పికొడుతూ దీనికి నిరసనగా కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ నిరసనలో బాబుకు వ్యతిరేకంగా వైకాపా శ్రేణులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 14 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా ఎలాంటి అభివృద్ధి చేయలేని బాబు నాల్గేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని బాబుపై ఎమ్మెల్యే నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో 30 లక్షల ఇళ్లు ఇచ్చిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. తమ హయంలో నిరి ్మస్తున్న ఇళ్లపై బాబు చేసిన విమర్శలను తిప్పికొట్టారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 60 శాతం ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. అధికార దాహంతో ఒక పక్క తండ్రీ, మరో పక్క లోకేష్‌బాబులు తమ పార్టీపై ఎన్ని అబ్బద్దాలు చెప్పినా ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. చంద్రబాబుకు వయోభారంతో ఏమి మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని, అందుకే ఆ పార్టీ నేతలు వెంటనే బాబుకు మానసిక వైద్యునితో వైద్యం చేయించాలని సూచించారు. రాష్ట్రంలో యువగళం పేరుతో బాబు తనయుడు చేస్తున్న పాదయాత్రలో అన్ని చోట్ల సిక్రిప్ట్ తయారు చేసుకొని ప్రసంగాలు చేస్తున్నారన్నారు. కోడుమూరులో తనపై చేసిన ఆరోపణలను రుజువుచేస్తారా అని సవాలు చేశారు. భూకబ్జాలు చేసింది టీడీపీ నేతలే అని, తుల్సాపురం,పసుల,తాండ్రపాడులో భూకబ్జాలు చేసి ఉంటే వాటిపై చర్చలు జరపడానికి డిబెట్‌ను నిర్వహించండని అన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు అద్దుగుల రాజశేఖరరెడ్డి,అమడగుంట్ల భీమేశ్వరరెడ్డి,లాయర్‌ప్రభార్,అద్దుగుల ప్రతాప్‌రెడ్డి,ప్యాలకుర్తి విజయయాదవ్,బలరాం,ఏకాంబరం,వెంకటేశ్వరు ,గూడూరు వైకాపా నాయకులు ఎల్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.